ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 08, ఏప్రిల్ 2023 16 పేజీలు



2లో...

## డాక్టర్ బండ్ల వీరేశ్వర్ కన్నుమూత

సంకల్ప, మాతృశ్రీ హాస్పిటల్స్ చైర్మన్‌గా మంచి గుర్తింపు

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39







2 లో..

# స్థలాల క్రమబద్ధీకరణకు.. అవకాశం

క్రమబద్ధీకరణకు దరఖాస్తుల స్వీకరణ
ఈ నెల 30 వరకు గడువు
125 గజాలలోపు స్థలానికి ఉచిత క్రమబద్ధీకరణ

**ఖమ్మం, ప్రభాతవార్త :** స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అసైన్డ్, అర్బన్ సీలింగ్ ల్యాండ్స్, అభ్యంతరాలు లేని ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలో ఉంచుకున్న వారికి క్రమబద్ధీకరణ ద్వారా హక్కులు కల్పించనున్నారు. 125 చదరపు గజాల లోపు స్థలాలను పేదలకు ఉచితంగా క్రమబద్ధీకరించనుంది. అంత కంటే ఎక్కువ విస్తీర్ణం ఉంటే మార్కెట్ ధర ప్రకారం క్రమబద్ధీకరిస్తారు. ఇందుకు గాను ప్రభుత్వం పలు నియమ నిబంధనలు రూపొందించింది.



# లీకుల వీరులు.. బయటకు రావాలి

-ప్రశ్నాపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరగాలి
-దోషులు ఎవరైనా శిక్ష పడాల్సిందే
ప్రధాని పర్యటనను నిరసించండి
-బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదం
-సమిష్టిగా వామపక్ష కార్యాచరణ
-మీడియా సమావేశంలో
కూనంనేని సాంబశివరావు


వివరాలు మెయిన్‌లో..

# బొగ్గు బావులను ప్రయివేట్ పరం చేస్తే.. ఒప్పుకోం

ప్రధాని మోడీ వెనక్కి తగ్గు... లేదంటే నిగ్గు తేలుస్తాం
సింగరేణి పరిరక్షణకు అందరూ కదలిరండి
మాటతప్పిన మోడీకి ముచ్చమటలు పట్టాలి
నేడు కొత్తగూడెంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి
విలేఖరుల సమావేశంలో ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు



2 లో..




2లో...

## శ్రీ వినాయక హాస్పిటల్‌పై విమర్శల వెల్లువ

- సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దొంగ బిల్లులంటూ ఆరోపణ

ఖమ్మం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని శ్రీ వినాయక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై కేసు నమోదు అయ్యిందని, ఈ హాస్పిటల్ నిర్వాహకులు దొంగ బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఈ మోసానికి పాల్పడినట్లు తీవ్ర స్థాయిలో విమర్శలు మీడియాలో రావడం తీవ్ర చర్చనీయాంశంగా

## డ్రోన్ దాడులను ఖండించండి

దక్షిణ సబ్ జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత



2లో...

చర్ల, ప్రభాతవార్త :
తెలంగాణ సరిహద్దు ఛత్తీస్ గఢ్‌లోని బట్టిగూడెం, పవురు గట్ట, మేనగట్ట, జబ్బగట్ట గ్రామాలపై జరిగిన డ్రోన్, హెలికాప్టర్ దాడులను ఖండించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాల మేరకే ఈ దాడులు జరుగుతున్నాయని మావోయిస్టు దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో అధికార ప్రతినిధి సమత పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. తామేడు పోలీసు స్టేషన్ పరిధిలోని మినగట్ట, బట్టిగూడెం, గ్రామాలపై శుక్రవారం ఉదయం డ్రోన్ దాడులు జరిగాయని ఈ దాడులను ఖండించాలని అన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని అడవి పంట పొలాలను, గుట్టలను లక్ష్యంగా



## బొగ్గుబావులను ప్రైవేట్‌పరం చేస్తే ఒప్పుకోం

**కొత్తగూడెం, ఏప్రిల్ 7 – ప్రభాతవార్త:**
తెలంగాణకే తలమానికంగా నిలిచి వెలుగు జిలుగుల సింగరేణిని చిమ్మ చీకటిగా మార్చే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం యోచిసోనతందని, సింగరేణి బొగ్గు బావుల ప్రైవేటీకరణకు ప్రధాని నరేంద్రమోడీ ప్రయత్నాన్ని విరమించుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి పరిరక్షణ కోసం భావితరాల భవిష్యత్తు కోసం సింగరేణి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతోందని, రాష్ట్రాన్ని అబాసుపాలు చేస్తూ సీఎం కేసీఆర్‌ను బదనాం చేయాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ అనేక జిమ్ముక్కులాడుతున్నారని యద్దేవచేశారు. ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిసూనత తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయడానికి కుట్రపన్నిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా, రాకుండా అడుగడుగునా అడ్డు తగులుతూనే ఉన్నారని, ఇటీవల ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో అడ్డంగా దొరికిపోయిన బీజేపీ దొంగలు వారి బుద్ది మారక ముందే విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ప్రశ్నాపత్రాలు లీకేజీ విషయంలో మరోసారి బీజేపీ కేటుగాళ్లు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఇటీవల కాలంలో ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రామగుండం ఏరియాలో పర్యటించిన మోడీ సింగరేణి విషయంలో 51 శాతం వాటా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బావుల ప్రైవేటీకరణ ప్రసక్తే లేదని, సింగరేని ప్రభుత్వ రంగ సంస్థలకే ఇసానతమని మాట ఇచ్చిన ప్రధాని మోడీ మాట తప్పారని, ఈ విషయంలో తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు.

**– మోడీ హటావో... సింగరేణి బచావో : ఎమ్మెల్యే వనమా**

శనివారం జరపతలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్ సాక్షిగా ప్రధాని మోడీ హటావో సింగరేని బచావో అనే నినాదాన్ని కేంద్ర ప్రభుత్వం విని దిగివచ్చేలా ప్రతీ ఒక్కరూ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే వనమా పిలుపునిచ్చారు.

**– తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు : ఎమ్మెల్సీ తాతా మధు**

కేంద్రంలో మోడీ సింగరేణి బొగ్గు బావుల ప్రైవేటీకరణ విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారిందని, మూడుకోట్ల తెలంగాణ ప్రజల గొంతు నొక్కే ప్రయత్నాన్ని మోడీ ప్రయ్నతిస్తుంటే చూస్తూ ఊరుకోమని మహాధర్నాతో సింగరేణిని పరిరక్షించుకుంటామని ఎమ్మెల్సీ తాతా మధు స్పష్టం చేశారు.

**– తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుండు: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

సింగరేణి సమాజాన్ని సింగరేణి మనుగడను పెను ప్రమాదంలోకి నెట్టేందుకు దేశ ప్రధాని మోడీ ప్రయత్నిసునతన్నారని తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా బొగ్గుబావుల ప్రైవేటీకరణను ప్రధాని మోడీ చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కొత్తగూడెంలో జరిగే మహాధర్నాకు అన్ని వర్గాల ప్రజలు సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్, టీబీజీకెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావ్, లావుడ్యా గిరిబాబు, జేవీఎస్ చౌదరి, మోరె భాస్కర్‌లు పాల్గొన్నారు.

## 125 గజాల లోపు స్థలానికి ఉచిత క్రమబద్ధీకరణ

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నిబంధనలకు లోబడే స్థలాలను క్రమబద్ధీకరించనుంది. 2 జూన్, 2014లోపు సదరు స్థలాల్లో నివాసం ఏర్పాటు చేసుకుని ఉండాలనే నిబంధనను సవరించింది. 2020, జూన్ 2లోపు ఆ ఆక్రమిత స్థలాల వారు వారి ఆధీనంలో ఉన్నట్లు ఆధారాలు ఉండాలి. ఈ మేరకు ప్రభుత్వం మార్చి 17న కొత్త జీవో జారీ చేసింది. జీవో 29 ప్రకారం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్‌ను తెరిచింది. జీవో 58, 59 పోర్టల్‌ను తెరవడంతో దరఖాస్తుల స్వీకరణ షురూ అయింది. ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం ఇవ్వడంతో ఉపయోగించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎక్కడైతే ప్రభుత్వ స్థలాలు వారి ఆక్రమణలో ఉన్నాయో వారు వివరాలను తెలుసుకుని అందుకు అనుగుణంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ నెల 30 వరకు దరఖాస్తులు చేసుకునే గడువుగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. గతంలో స్థలాల క్రమబద్ధీకరణకు సరైన ఆధారాలు లేని దరఖాస్తులు చేసుకున్నారు. కొందరి దరఖాస్తులను తిరస్కరించారు. అలా తిరస్కరించబడిన వారు ప్రస్తుతం సరైన ఆధారాలతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. 125 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని నివాసం ఉంటూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు, జీవో 58 ప్రకారం ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారు. 2020, జూన్ 2లోపు నివాసం ఉన్న వారికే క్రమబద్ధీకరణ అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు. 126 నుండి 250 గజాల స్థలం కలిగిన వారు రిజిస్ట్రేషన్‌కు అయ్యే ధరలో 50 శాతం చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. 251 నుండి 500 గజాల స్థలంలోపు అయితే 75 శాతం చెల్లించాలి. 500 గజాల స్థలం పైబడి ఉంటే 100 శాతం రిజిస్ట్రేషన్ ధర చెల్లించాల్సి ఉంటుంది. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో సైతం ఆక్రమణకు గురైన స్థలాల క్రమబద్ధీకరణకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ నియమ నిబంధనలు రూపొందించింది. ప్రభుత్వ ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించడంతో ఎక్కువ శాతం దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. ఇప్పటికే మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ఊపందుకుంది. పోర్టల్‌లు కూడా తెరుచుకోవడంతో ఇబ్బంది లేకుండా పోయింది. ఈ విషయమై సంబంధిత అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.

## వాడగళ్ల వానకు పలు గ్రామాల్లో భారీగా నష్టం



**కొత్తగూడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**
మండలంలోని దుర్గారంలోని గుండ్రపల్లిలో, వేలుబెల్లి, ముష్మి, గ్రామపంచాయతీలోని పలు గ్రామాల్లోని శుక్రవారం సాయంత్రం ఈదురు గాలితో అకాలవర్షం పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఇండ్లపై కప్పులు రేకులు పూర్తిగా లేకుండా లేచి రోడ్డున పడ్డాయి. దీంతో ఇంట్లోని సామాగ్రి తడిపోవడంతో రాత్రి ఎలా తలదాచుకోవాలి అని భయంతో బాధితులు చెప్పుతున్నారు. వెంటనే బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.






## శ్రీ వినాయక హాస్పిటల్‌పై విమర్శల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి..)

మారింది. గత కొంతకాలంగా ఖమ్మం నగరంలో ఇటువంటి మోసాలు జరుగుతున్నప్పటికీ వాస్తవాలు మాత్రం వెలుగులోకి రాలేదు. పేషెంట్లకు దొంగ బిల్లులు ఇచ్చి పర్సంటేజీల రూపంలో డబ్బులు దండుకుంటున్నారన్న అభియోగాలపై ఖమ్మం నెహ్రూనగర్‌లో ఉన్న శ్రీ వినాయక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడకు చెందిన మరో హాస్పిటల్‌పై సైఫాబాద్ పీఎస్‌లో కేసు నమోదై అక్కడి నుండి సీసీఎస్‌కు బదిలీ అయినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దొంగ బిల్లులు సృష్టించి బిల్లులు ఇచ్చే క్రమంలో 50శాతం మేర కమీషన్లు తీసుకుంటున్నారన్న విమర్శలు వెలువడుతున్నాయి. దీనిపై ఆయా ఆసుపత్రులపై, అదేవిధంగా దీనికి కారకులైన మరో నలుగురు వ్యక్తులపై కేసులు నమోదైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన పరిణామాలపై శ్రీ వినాయక హాస్పిటల్ నిర్వాహకులు పసుమర్తి లక్ష్మణ్‌రావును ప్రభాతవార్త వివరణ కోరగా అటువంటిదేమీ లేదని, మాకు ఆవిషయం తెలియదని పేర్కొన్నారు. మీడియాలో వస్తున్న కథనాలు తనకు తెలిసిందని, కేసులు తమ ఆసుపత్రులపై నమోదు కాలేదని, ఆవిషయం తనకు తెలియదని వివరణ ఇచ్చారు. ఇదే అంశంపై డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. మాలతిని వివరణ కోరగా ఆ విషయం తనకు తెలియదని, అధికారికంగా తనకెటువంటి ఆదేశాలు రాలేదన్నారు.

## డ్రోన్ దాడులను ఖండించండి

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకుని డ్రోన్‌లతో బాంబులతో హెలికాప్టర్, ఫైరింగ్ చేశారని అన్నారు. పోలీసులు జరిపిన ఈ దాడుల్లో అమాయక ప్రజలు బలయ్యే అవకాశం ఉందన్నారు. వేసవికాలం కావడంతో గ్రామాలలోని ఆదివాసీలు ఇప్పపూలు ఏరుకోవడానికి వెళ్ళిన క్రమంలో అనుకోకుండా ఆకాశం నుండి ఫైరింగ్ జరగడంతో ప్రజలు భయకంపితులై ప్రాణాలు రక్షించుకోవడానికి పరుగులు పెట్టారని అన్నారు. గత నెల 25న జగదళ్‌పూర్‌లోని కరన్‌పూర్ క్యాంపులో జరిగిన సీఆర్‌పీఎఫ్ వార్షికోత్సవంలో పాల్గొనే పేరుతో అమిత్‌షా వచ్చి మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని భద్రతా బలగాలకు దిశానిర్దేశ్యం చేసినట్లు వెల్లడించారు. అనంతరం కిష్టారం దగ్గరలోని పొట్టింగ్ క్యాంపుకు వచ్చి చుట్టు పక్కల ఉన్న పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు చేసినట్లు తెలిపారు. నాటి నుండి ఈ దాడులు ఉధృతమయ్యాయని పోలీసు బలగాలు తన ఇన్‌ఫార్మర్‌ల ద్వారా నిఘా పెట్టి పక్కా సమాచారంతో ఈ దాడులు చేస్తున్నారని అన్నారు. దండకారణ్యంలోని వనరులను సామ్రాజ్య వాదులకు దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు దారదత్తం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలు ఇక్కడ జరుగుతున్న ప్రజాపోరాటాలు, ప్రజాయుద్ధాల కారణంగా అమలు కావడం లేదన్నారు. అందుకే వీలైనంత తొందరగా ప్రజా యుద్ధానికి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితులలో ప్రజలు తమ అస్తిత్వం కోసం, తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు. ఇక్కడ పోరాడుతున్న ప్రజలకు మద్దతుగా మేధావులు, ప్రజాసంఘాలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, రాజ్యాంగ వ్యతిరేక డ్రోన్, వైమానిక దాడులను ఖండించాలని, ప్రజా ఉద్యమాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు.

## దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ : ఎమ్మెల్యే

**సంగెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో గీసు కొండ మండలపరిధిలో నిర్వహించిన సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ ధనిక సంస్థలకు దోచిపెడుతుందని, నిరుపేద వర్గాలను మోసం చేస్తుందని దేశంలోని సామాన్య కుటుంబాలపై భారం మోపిన ఏకైక ప్రధా నమంత్రి నరేంద్రమోడీ అని ఆయన దుయ్యబట్టారు. అభివృద్ధి దిశగా ముం దుకు దూసుకెళ్లుతున్న తెలంగాణ రాష్ట్రంపై కక్షసాధింపు చర్యలకు పాల్ప డుతున్నదని విమర్శించారు. రాబయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరి మోగించడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా సిద్ధంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

## తల్లాడలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

*తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆర్‌సిఎం చర్చి పరిధిలోని సంఘ సభ్యులు హాజరై విషాదవదనంతో ఏసుక్రీస్తు పాటలు పాడుతూ సిలువను మోసారు. మత గురువులు సురేష్, ఎం.శ్రీకాంత్, మాజీ జట్పిటిసి మూకర ప్రసాద్, ఫ్రాన్సిస్, కర్నాటి లక్ష్మారెడ్డి, లాజర్ పాల్గొన్నారు. స్థానిక సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దామాల శ్రీను, నరసింహారావు, బుజ్జి,



చింతా రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి తుమ్మల

*సత్తుపల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి జాతర తిరునాళ్ల మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎ మ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి వారిని శాలువాలతో



సత్కరించారు. ఎమ్మెల్యే సండ్ర ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, రైతులు పాడి పంటలతో, సుఖ శాంతులతో చల్లగా చూడాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మొక్కుకున్నారు. జాతరకు ఎంతో మంది భక్తులు తరలి వచ్చి వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర



వెంట దమ్మపేట జెడ్పిటీసి పైడి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటిసి రామారావు,ఆత్మ ఛైర్మన వనమా వాసు, సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, మాజి ఆత్మ ఛైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పోరుబాట

### నేడు కొత్తగూడెంలో బీఆర్ఎస్ సింగరేణి కార్మికుల మహా ధర్నా

*సత్తుపల్లి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:*

సింగరేణి గనుల ప్రైవేటీకరణను నిరశిస్తూ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కొత్తగూడెంలో


శనివారం మహాధర్నాను నిర్వహించ తలపెట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జేవీఆర్, కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు జె. శ్రీరామ్మూర్తి, జి.మురళీ, జి. శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ తెలంగాణలో మూడు బొగ్గు గనులు వేలం ద్వారా ప్రైవేటీకరణ పట్టారని, ఇట్టి ప్రైవేటీకరణను నిరశిస్తూ టీఆర్ఎస్ పార్టీ తెలంగాణ బొగ్గు గని పార్టీ కార్మిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో పెద్ద



ఎత్తున మహాధర్నా నిర్వహించ తలపెట్టినట్లు వారు అన్నారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నందున దీనిని దెబ్బతీయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను నిరశిస్తూ మహాధర్నా కార్యక్రమాన్ని కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినట్లు వారు తెలిపారు. తెలంగాణలో సత్తుపల్లి జేవీఆర్ ఓసీ 3 శ్రావణపల్లి, పెనగడప 3 ఉపరితల గనులను వేలం వేయాలని ఇప్పటికే కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చిందని ఈ వేళాన్ని తిప్పికొడుతూ సింగరేణికే ఈ గనులు కేటాయించాలని ఈ మహా ధర్నాలో సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జేవీఆర్, కిష్టారం ఓసీల ఫిట్ సెక్రటరీలు జె. శ్రీరామ్మూర్తి, జి.మురళీ, జి. శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ ఛైర్మన్ వనమా వాసు, మాజీ ఆత్మ ఛైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్ చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలీ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, సింగరేణి కార్మికులు చారి, ఎస్ రమేష్, టిబిజికెస్ నాయులు మాధవరెడ్డి, ఉపేంద్రచారి, నాగ ప్రకాష్, కోటేశ్వరరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*

కరెంట్ స్తంభాలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని బండారిగుంపు గ్రామానికి చెందిన కురం శ్రీనివాసరావు విద్యుత్ స్తంభాలతో మామిళ్ళవారిగూడెం వైపు వెళ్తుండగా రాళ్ళవాగు మూల మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదం గమనించిన డ్రైవర్ ట్రాక్టర్‌పై నుండి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు. కాగా ఆ సమయంలో అటువైపుగా ఎటువంటి వాహనాలు రాకపోవడం, డ్రైవర్ కూడా దూకేయడంతో పెనుప్రమాదమే తప్పినట్లు అయింది.

## నిషేధిత గంజాయి పట్టివేత



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గురువారం సాయంత్రం 4 గంటలకు ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శ్రీకాంత్ ఎస్సై, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేస్తుండగా భద్రాచలం పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని ఆపి తనిఖీ చేయా నిషేధిత గంజాయి పట్టుపడింది. వారిని అదుపులోకి తీసుకొని విచారిం చగా వినయ్ కుమార్, విష్ణువర్ధన్, రమాదేవిలు ఆటోరిక్షా, హీరో మోటార్ సైకిల్‌లలో 14 కిలోల గంజాయినీ ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలో గల సీలేరు వద్ద కొనుగోలు చేసి భద్రాచలం వద్ద ఇసుక రాంప్ వద్ద దాచిన గంజాయిని బూర్గంపహాడ్‌కు అక్రమంగా గంజాయి తరలింపులో భాగస్వాములుగా ఉన్నారని గుర్తించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.2,80,000 ఉంటుందని తెలియజేశారు. టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో కార్మికురాలు మృతి

*కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*



కల్లూరు మేజర్ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికురాలు కాకాటి ధనమ్మ (55) శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని రోడ్డు దాటుతుండగా సత్తుపల్లి వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. తోటి కార్మికులు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమద్యంలో మృతిచెంది నట్లు కుటుంబీకులు తెలిపారు. ధనమ్మకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ధనమ్మ మృతిపట్ల ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ నీరజా రఘు, పాలకవర్గం, ప్రముఖులు తదితులు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

### పెందుర్తి రవికుమార్‌కు మాతృవియోగం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:*



బైరవునిపలి ్ల గ్రామంకు చెందిన పిఎమ్మార్ ట్రస్టు ఛైర్మన్, ఎన్నారై, పెందుర్తి రవికుమార్‌కు శుక్రవారం మాతృవియోగంకు గురైనారు. అమెరికాలో ఉంటున్న పెందుర్తి రవికుమార్ మాతృమూర్తి సుగుణమ్మ (92) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్నారు. మృతురాలు సుగుణమ్మకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెందుర్తి రవికుమార్ తన తండ్రి మధుసూదనరావు (పిఎంఆర్) ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల మన్ననలను పొందారు. నాక్ సెంటర్ పేరుతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. మాతృమూర్తి సుగుణమ్మ సలహాలు, సూచనలతో కుమారుడు ె రవికుమార్ సేవా కార్యక్రమాలు మరింతగా విస్తృతం చేస్తున్నారు. ఈ నేపధ్యంలో మిత్రుడు రవికుమార్ మాతృమూర్తిని కోల్పోవడం చాలా భాదాకరమని పిఎంఆర్ ట్రస్టు వైస్‌ఛైర్మన్ ఎస్‌విఆర్ పురుషోత్తమరావు, బాధ్యులు విజయ్‌కుమార్, ఎస్.నాగార్జున అన్నారు. మాతృవియోగంకు గురైన రవికుమార్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

### శ్రీ కాళహస్తి వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో మండలవాసి మృతి

*అశ్వాపురం,ఏప్రిల్07,ప్రభాతవార్త.*



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాళహస్తి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికిచెందిన ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడినట్లు సమాచారం. అశ్వాపురంలోని కొప్పుల శ్రీను తన కుటుంబ సభ్యులతో కలసి కారులో తిరుపతి దైవదర్శ నానికి వెళ్తుండగా శ్రీకాళహస్తి సమీపంలో వీరు ప్రయాణించే కారును లారీ ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు కాగా డ్రైవర్ బొజ్జ కోటేశ్వరరావు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, శ్రీను కోమాలోవున్నట్లు,అతని భార్యకు బలమైన గాయాలు కాగా,వారిని తిరుపతి హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

### మోడి పర్యటనను విజయవంతం చేయండి

*తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

ప్రధానమంత్రి మోడి హైద్రాబాద్‌లో శనివారం నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజేపి నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. బిజేపి రాష్ట్ర కమిటీ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

ఇండస్ట్రీయల్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా తల్లాడ, అన్నారుగూడెం, గోపాలపేట తదితర ప్రాంతాలకు శనివారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నాం గం. 3.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు ఈ సమాచారాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.




# సింగరేణి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా నేడు మహాధర్నా

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:*

నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉదయం 10గంటలకు సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మహాధర్నా నిర్వహించనున్నట్లు, ఈ మహాధర్నాకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతనిధులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అనుబంధసంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కోరారు. ఆయన శుక్రవారం



మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరశిస్తూ మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ బొగ్గు బ్లాకులను వేలం వేసి ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తెంగాణాకు ఆయువుపట్టు వంటి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కేటాయించాలని చూస్తుందన్నారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే సింగరేణి సంస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుతందన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం స్పందించి బొగ్గు బ్లాకుల వేలంవేసే నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలన్నారు. సింగరేణి కార్మికులకు అనేక హక్కులు కల్పించి, యువతకు ఉద్యోగాలిస్తున్న సీఎం కేసీఆర్ సింగరేణిని ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటుపరం కానివ్వబోరని ఆయన తెలిపారు.

# ప్రమాదంలో గాయపడిన హరిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:*



మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్‌కు చెందిన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త బానోత్ హరి ఇటీవల ప్రమాదంలో గాయపడడంతో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు హరికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ శేషగిరినగర్ అధ్యక్షులు వేముల లక్ష్మయ్య, పార్టీ నాయకులు వేమూరి రఘు, దాసరి వెంకన్న, భూమయ్య, బుచ్చయ్య, రవి, రామకృష్ణ, బాలు, దుర్గారావు, మాధవి, సుహాసిని, జోష్ణ, సుప్రియ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం లలిత్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:*



ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఒత్తిడిని జయించవచ్చునని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సింగరేణి ఏరియా మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పైలెట్‌కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ శ్రీరామచంద్రమిషన్, ప్రభుత్వ సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్ పేరిట నిర్వహించిన యోగా మహోత్సవ ఉచిత శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు యోగా చేడయం వలన ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చునన్నారు. మూడు రోజుల పాటు యోగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కార్మికులకు, ఉద్యోగులకు యోగా, ధాన్యంలో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ టీవీ.రమణ, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, ఏటీవో లక్ష్మణ్, నోడల్ కోఆర్డినేటర్ టి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న అప్రెంటీస్, జాబ్‌మేళా

**- మణుగూరు ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:*

ఈ నెల 12న మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల నందు ఉదయం 10గంటలకు అప్రెంటీస్, జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రీమియర్ ఎనర్జీ, వీఎల్ఆర్ కంపెనీ, తోషిబా కంపెనీ హైద్రాబాద్, మారుతీ సుజూకీ సత్తుపల్లి, తాళ్లూరి టెక్స్‌టైల్స్ వీఎంబంజర వారి ఆధ్వర్యంలో ఆయా ట్రేడుల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్రానిక్ మెకానిక్, డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు అప్రెంటీస్, జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేళాకు విచ్చేసే అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా పేర్లు నమోదుచేసుకొని అన్ని ధృవీకరణ పత్రాలతో మేళాకు హాజరుకావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు అదేరోజు కంపెనీవారు అపాయింట్‌మెట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సూర్యాప్యాలెస్ వద్ద ఐఎంఏ అద్యక్షుడు ప్రముఖ పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ కంభంపాటి రంగారావు, ఐఎంఏ కోశాధికారి ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీనివాసరావు, ప్రముఖ ఫిజిషియన్ డాక్టర్ సీఆర్‌పీఎస్ కృష్ణ, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గౌతమ్, ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ డాక్టర్ బాబురావు,






డాక్టర్ అయ్యప్పలు పాల్గొని మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న దాదాపు 200 మంది పారిశుధ్య కార్మికులకు ఉచితంగా రకనతపోటు, మధుమేహ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన మందులు ఉచితంగా అందించారు. నడుము నొప్పి ఉండి 50 ఏళ్లు పైబడిన వారికి నడుమునొప్పి బెల్టులు, అయింట్‌మెంట్ కూడా ఉచితంగా అందించారు. నిరంతరం మున్సిపాలిటీలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంచడానికి తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి నిర్విరామంగా కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు వైద్యులుగా మా వంతు ఉచిత వైద్యాన్ని అందిద్దామనే ఉద్దేశంతోనే మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, శానిటరీ జవాన్లు నవీన్, సలీం, లక్ష్మణ్; రవి, రామారావు, నరేష్, శ్రీహరిలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని లీకేజీల పన్నాగం బిజెపి కుట్ర

**బండి ఫోన్లో ఢిల్లీ లీకేజీల రహస్యం ఉంది**
**ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7:**



తెలంగాణలోని లీకేజీల పన్నాగంతో బిజెపి కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే సతీష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహెందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా ఎమ్మెల్యే సతీష్, జడ్పి చైర్మన్ సుధీర్‌లు హజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దేశ స్థాయిలో శక్తివంతంగా ఎదుగుతందనే ఉద్దేశంతో బిజెపి కేంద్రం స్థాయిలో కుట్రలు పన్నుతుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు బిఆర్ఎస్ సంక్షేమ పధకాలకు ఆకర్శితులు అవుతున్నారని అందుకే బిజెపి ఓర్వలేక బురద జల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు కాంగ్రెస్ బిజెపి ఎన్నికుట్రలు చేసినా హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలకు ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. గ్రామాల్లోని ప్రతి కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేడాలని అన్నారు. బండి సంజయ్ ఫోన్లో ఢిల్లీ రహస్యం ఉందనే ఫోను పోలీసులకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ముల్కనూర్ గ్రామ అధ్యక్షులు శనిగరం సదానందం, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులుల మండల సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, ముల్కనూర్ ఎంపిటిసిలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేశ్, సీనియర్ నాయకులు నవాబు పాషా, మండల యూత్ ప్రదాన కార్యదర్శి గుడికందుల రాజు, మాజి ఎంపిపి సంఘ సంపత్, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయుడు ఏసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తు గుడ్‌ఫ్రైడే

*బోనకల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :*
మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయులు పట్ల కరుణ, శుత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం... ఇది జీసస్ జీవితం, మానవాళికి ఇచ్చిన సందేశం. జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్‌ఫ్రైడే... ఏసు క్రీస్తు సిలువ వేయబడిన రోజు గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రజలకోసజం ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. సిలువ మీద తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కూడా క్షమించమని భగవంతున్ని వేడుకున్న మహోన్నత క్షమాగుణ సంపన్నుడు ఏసుక్రీస్తు అని పేర్కొన్నారు. గుడ్‌ఫ్రైడే క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజని అన్నారు. సమస్త మానవాళజ పట్ల ప్రేమ, నిస్సాహాయుల పట్ల జాలి, అవధులు లేని త్యాగం, సడలని ఓర్పు, శుత్రువుల పట్ల క్షమాగుణం అనే గొప్ప లక్షణాలను కలిగిఉండడం కరుణామయుడైన ఏస్నుకీస్తుకే సాధ్యమైందని



అన్నారు. ఈ లక్షణాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. మానవజాతికి శాంతి, సహానం అహింస సౌభ్రాతృత్వాలను క్రీస్తు తన ఆచరణ ద్వారా సమస్త మానవాళికి సందేశంగా ఇచ్చాడని తెలిపారు. విబేధాలు తారతమ్యాలు లేకుండా మనుషులంతా ఒక్కొక్కటిగా కలిసి ఉండేందుకు ఏసుక్రసీఉ బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. గుడ్‌ఫ్రైడేను ప్రరజలు దైవ ప్రార్ధనలతో జరుపుకోవాలని, ప్రజల మధ్య శాంతి, సామరస్యం విలసిల్లాలని ఈ సందర్భంగా ఫాదర్, ఆకాంక్షించారు. బోనకల్ మండలం అన్ని గ్రామంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు జరిగినవి ప్రొద్దుటూరు విచారణ గురువులు ఫాదర్ మలమట్టి ఏసురత్నం ఆధ్వర్యంలో లక్ష్మీపురం, ప్రొద్దుటూరు, నాగిలికొండ తూటికుంట్ల, రెడ్డిగూడెం, సీతారాంపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. పవిత్ర తపస్సు కాలంలో భాగంగా గత 40రోజుల నుండి పవిత్ర దీక్షలు చేస్తూ, ఉపవాసాలు ఉంటూ ప్రార్ధనలు జరుపుకున్న క్రైస్తవులు చివరిరోజు అయిన పవిత్ర శ/క్రవారం రోజున ఏసు క్రీస్తు సిలువ శ్రమలను ఆరాధించుకుంటూ గ్రామ వీధులలో సిలువను మోస్తూ, సిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీక్షాపరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రేపు పొంగులేటి క్యాంపు కార్యాలయం ప్రారంభం

*బోనకల్, ఏప్రిల్ 7,, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన బోనకల్ మండల పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయం శనివారం ప్రారంభం కానుంది. ఈ మేరకు పొంగులేటి అనుచరులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30గంటలకు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కావున నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## నేడు పొంగులేటి క్యాంప్ కార్యాలయం ప్రారంభం

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :*




రేపు ఉదయం 11:30నిమిషాలకి మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎర్రుపాలెఒం మండలంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం ప్రారంబోత్సవానికి విచ్చేయుచున్నారు. మండలంలో అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, శ్రీనన్న అభిమానులు పెద్దఎత్తున ఈ ప్రారంబోత్సవ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు నాయకులు డా॥ కోటా రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, రజడ్పీటీసీ శీలం కవిత, జిల్లా స్ధాయి మండల స్ధాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :*
మండలంలోని అన్ని చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బనిగండ్లపాడు, అయ్యవారిగూడెం ఆర్సీఎం చర్చిలలో విచారణ గురువులు తలపనేని అంతోని, ఫాదర్ ఐజాక్





ఆధ్వర్యంలో సిలువ యాత్రను గ్రామ వీధుల గుంట ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనల మధ్య భక్తులు గురువులు ఆశీర్వాదాలు పొందారు. శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా విచారణ గురువులు అంతోని, ఐజాక్ మాట్లాడుతూ... ఏసు సిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. క్రీస్తు సిలువ యాత్రతోనే మానవాళికి పాప విముక్తి కలిగిస్తుందని, క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయాగుణాలు ఆలవచ్చుకోవాలని అన్నారు. పాపుల కోసమే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి సిలువలో రక్తం చిందించి ప్రాణాలు అర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, సిస్టర్స్, భక్తులు పాల్గొన్నారు.

## కోవిడ్‌పై అప్రమత్తత అవసరం

### -న్యాయసేవసదస్సులో వైద్యుడు రాంబాబు

*మధిర,ఏప్రిల్7ప్రభాతవార్త*



ప్రస్తుత తరుణంలో కోవిడ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖవైద్యులు కోటరాంబాబు ప్రజలను కోరారు. శనివారం ప్రపంచ ఆరోగ్యది నోత్సవాన్ని పురష్కరించుకుని మండల న్యాయ సేవాసాధి కారత సంస్థ ఆధ్వర్యంలో మధిర జడ్జి డి.ధీరజ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని కెవిఆర్ జనరల్ ఆసుపత్రిలో న్యాయచైతన్యసదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యుడు రాంబాబు మాట్లాడుతూ ప్రజారోగ్యంపై న్యాయపరమైన అంశాలపై ప్రజలకు, ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యపరిరక్షణపై దృష్టిసారించి పర్యావరణ,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఆహారపదార్ధాలను కూడా పరిశుభ్రమైన వాటిని తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా మరోమారు కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వారు వ్యక్తంచేసారు. ఈకార్యక్రమంలో మండల న్యాయసేవా అధికారసంస్థ అధికారి సూర్యనారాయణ, న్యాయవాదులు గంధంశ్రీనివాసరావు,పుట్టాశ్రీనివాసరావు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో శ్రీనన్న పర్యటన

## - క్యాంపుకార్యాలయాల ప్రారంభం-భవిష్యత్ కార్యాచరణలో అడుగులు

*మధిర,ఏప్రిల్7ప్రభాతవార్త*
ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు పొంగులేటిశ్రీనివాసరెడ్డి శనివారం మధిర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గ కేంద్రం మధిరతో పాటు బోనకల్, ఎర్రుపాలెం మండలాలలో నూతనంగా ఏర్పాటుచేయ నున్న ఆయన క్యాంపుకార్యాలయాలను శనివారం ఉ.9,30గం.లకు బోనకల్ మండలంలో, 11గం.లకు మధిరలో, 12.30గం.లకు ఎర్రుపాలెం మండల కేంద్రాలలో ఆయన ఈపర్యటనలో ప్రారంభించనున్నారు. అధికారపార్టీ బిఆర్ఎస్‌ను విభేధించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న తన అనుచరులు, అభిమానులను ఐక్యం చేసుకుంటూ భవిష్యత్ రాజకీయ వేధిక దిశగా అడుగులు వేస్తున్న క్రమంలో ఇప్పటి వరకు నియోజకవర్గాల వారిగా ఆత్మీయసమ్మేళనాలను నిర్వహించి తన ప్రాభవాన్ని శ్రీనన్న బ్రాండ్‌కు ఉన్న ఫాలోయింగ్‌ను బహిర్గతం చేస్తూ వస్తున్నారు. ఈక్రమంలో కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్ధులను కూడా ప్రకటించి జిల్లా రాజకీయాల్లోని మేధావులకు సైతం అర్ధంకాని విధంగా తన రాజకీయప్రయాణపు అంతరంగాన్ని పరోక్షంగా వెల్లడించడం జరిగింది. జాతీయ పార్టీలుగా ఉన్న బిజెపి.కాంగ్రెస్ పార్టీలతో పాటు వైఎస్సార్‌టిపి పార్టీలో చేరుతున్నారన్న ఊహాగానాలకు వ్యూహాత్మకంగా తన పంథావేరు అనే అంశాన్ని బహిరంగపరిచారు. ఈక్రమంలో ముందస్తు గా నిర్ణయించుకున్న ఆచరణాత్మక ప్రణాళికల్లో బాగంగా ప్రత్యేకంగా నియోజకవర్గ కేంద్రంతో పాటు ప్రతి మండల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలను ఏర్పాటుచేయడం ద్వారా తనఅనుచర గణాన్ని ఏకతాటిపైకి తీసుకు రావడం, తద్వారా భవిష్యత్‌రాజకీయ ప్రస్థానంలో బాగంగా అతిత్వరలో తీసుకోబోయే రాజకీయపార్టీ వేధిక నిర్ణయానికి అనుగుణంగా ఇప్పుడు ఏర్పాటుచేయనున్న కార్యాలయాలు వేధికలుగా మారనున్నాయని చెప్పవచ్చు. కాగా ఖమ్మం జిల్లా రాజకీయాలలో పొంగులేటికి ప్రధాన భూమికగా నిలుస్తున్న మధిర నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిసారించి ఆదిశగా ప్రజల్లోకి వెళ్ళాలని యోచిస్తున్నట్లు సమాచారం.

## ప్రభువు యేసు మార్గం అందరికి ఆచరణీయం

*మధిర,ఏప్రిల్7ప్రభాతవార్త*
శిలువ వేసిన వారిని కూడా ప్రేమతో ఆత్మీయతతో అక్కున చేర్చుకున్న యేసుప్రభువు ప్రపంచానికి చూపిన ప్రేమమార్గం అందరికీ ఆచరణీయమైనదని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే' వేడుకలను పురష్కరించుకుని మండలంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈకార్యక్రమాలలో బాగంగా పట్టణంలోని హెబ్రోను చర్చిలో జరిగిన కార్యక్రమానికి లింగాలకమల్‌రాజ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రపంచానికి దేవుని సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి వచ్చిన దేవదూత క్రీస్తు తన బోధనలతో మానవాళికి మహోన్నతమైన జీవనమార్గాన్ని అందించారన్నారు. ప్రార్ధించే పెదవులే సాటివారిపట్ల ప్రేమను, కరుణను కలిగి



ఉండాలని ఆయన చర్చిలోని క్రైస్తవకుటుంబసభ్యులను కోరారు. కాగా



పట్టణంలోని శతాధిక బాప్టిస్టు చర్చి, బయ్యారంలోని చర్చిలో ప్రత్యేక ఉపవాసదీక్షలను కొనసాగించిన క్రీస్తుదీవకులు వారు అతిపవిత్రతతో ఆచరించిన ఉపవాసదీక్షలను విరమించి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. దేశినేనిపాలెం గ్రామంలో బయ్యారం విచారణ గురువులు ఫాదర్ జూగుంటప్రభాకర్ ఆధ్వర్యంలో 40రోజులపాటు ఉపవాసదీక్షలు చేపట్టిన ఏసుక్రీస్తు శిలువశ్రమలను ఆరాధించుకుంటూ గ్రామవీధులలో శిలువను మోస్తూ ముందుకుసాగారు.




# ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**- అన్యజనులను**

**ఆకర్షించిన సిలువమార్గం**

చంద్రుగొండ, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త: చంద్రుగొండ మండలంలో క్రైస్తవ సోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దక్షిణ ఇండియా సంఘం డోర్నకల్ అధ్యక్ష మండలం చంద్రుగొండ పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ ఎం.దేవాదానం ఆధ్వర్యంలో చంద్రుగొండ గానుగపాడు గుంపెన మద్దుకూరు గ్రామాల్లో ఉన్న సీఎస్ఐ చర్చీల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు చర్చిల్లో



ప్రార్ధనలు ప్రారంభించి మద్యాహననం 3 గంటల వరకు ప్రత్యేన ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా పాస్టర్ దేవదానం మాట్లాడుతూ.. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గుర్తించి క్రైస్తవులకు బోదించారు. క్రీసునత యేసును చిత్ర హింసలకు గురి చేస్తున్న వారిని క్షమించాలని, ఏసుప్రభు వారి తండ్రి వీరు ఏం చేస్తున్నారో వీరు ఎరుగరు, గనుక వీరిని క్షమించుడి అని పలికిన వాగ్దానం వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపాలెంలో ఉన్న ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రెవరెండ్ రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ నుంచి సిలువ మార్గమును ఏర్పాటు చేసి యేసు ప్రభువుని సిలువ మోసిన విధంగా చంద్రుగొండ నుంచి అయ్యన్నపాలెం వరకు సిలువ మోసుకు వెళ్తున్న ప్రదర్శన పలు అన్యజనులను ఆకర్షించే విధంగా చేశారు.

## క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి

చంద్రుగొండ, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుడ్‌ఫ్రైడే సందర్భంగా చంద్రుగొండ మండలం గానుగపాడు సెయింట్‌పాల్ సీఎస్ఐ చర్చిలో శుక్రవారం క్రైస్తవ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి డెవలప్‌మెంట్ కోసంం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. క్రైస్తవ సోదరులందరికీ పేరుపేరున శుభాకాంక్షలు తెలుపుతూ ఎల్లప్పుడు అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. అదే విధంగా గానుగపాడులోని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గనాయకుడు జారె ఆదినారాయణ, భోజ్యా నాయక్, మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## బిసీ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షునిగా కుమార్ యాదవ్

మల్హర్‌రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిసీ వర్కింగ్ జర్నలిస్ట్ ఉపాధ్యక్షునిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్(నవ తెలంగాణ)ను నియామకం చేసినట్లుగా జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సామంతుల శ్యామ్ ఈసందర్భంగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్, కోశాధికారి పశుల రాజు, బెల్లం తిరుపతి, అడ్డగట్ల శ్రీధర్‌తో పాటు జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో ఈబాధ్యత అప్పజెప్పిన తాను జర్నలిస్టుల హక్కుల కోసం యూనియన్‌లకు అతీతంగా తనవంతుగా పోరాటం చేస్తానని ఎన్నికైన కుమార్ యాదవ్ తెలిపారు.

## టిప్పర్ ఢీకొట్టి వన్యప్రాణులు మృతి..!

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు**

**-సంబంధీకులకు నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడి**

మల్హర్‌రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు-మల్లారం గ్రామాల అటవీ సమీపంలోని ప్రధాన రహదారిపై ఒగుర్తు తెలియని లారీ అతివేగంగా వెళ్తూ సుమారు ఆరు అడవిపందుల మృతికి కారణమైన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. కొయ్యూర్ రేంజర్ కిరణ్ కుమార్, తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పూర్తి కథనం ప్రకారం..తాడిచర్ల ఓసిపి నుంచి భూపాలపల్లి కాకతీయ పవర్ ప్లాంట్‌కు బొగ్గును తరలిస్తున్న లారీలతో పాటు మల్లారం క్వారీ నుంచి ఇసుక తరలిస్తున్న లారీలతో ఒగుర్తు తెలియని ఒటిప్పర్ అతివేగంతో అడవిపందుల మంద రోడ్డు దాటుతున్న క్రమంలో పందులను ఢీకొట్టినట్లుగా తెలుస్తున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంపై క్వారీ యజమానికి, ఓసిపి అధికారులకు షోకాజ్ నోటీస్‌లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అయితే అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉపసర్పంచ్ రాజబాబుకు సర్పంచ్ బాధ్యతలు

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాత్‌పల్లి సర్పంచ్ దుర్గం వెన్నెల గత కొన్నాళ్లుగా గ్రామ సభలకు, పంచాయతీ వార్డు సభ్యుల సమావేశాలకు మాత్రమే హాజరౌతున్నారని తెలిపారు. సర్పంచ్ గ్రామ పంచాయతీలో, గ్రామంలో అందుబాటులో ఉండడం లేదని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నివేదికను సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పరిపాలన సౌలభ్యం కోసం తాత్కలిక సర్పంచ్‌గా గుండ్రాత్‌పల్లి ఉపసర్పంచ్ ఎన్.రాజబాబుకు బాధ్యతలు అప్పగించినట్లు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య వెల్లడించారు.

## గులాబి గూటికి కర్రు నాగయ్య

**-సాధరంగా ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో కాటారం మండలం ఒడిపిలవంచకు చెందిన కర్రు నాగయ్య బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకున్నారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీలో చేరి ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి గూటికి చేరుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొనగా కర్రు నాగయ్యకు గులాబి కండువా కప్పి వారిని బిఆర్ఎస్ పార్టీలోకి మంత్రి సాధరంగా ఆహ్వానించారు.

## క్రికెట్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్

చిట్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలకేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను సర్పంచ్ పూర్ణచందర్ రావు టాస్ వేసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ చింతల మహేందర్, కమిటీ నాయకులు రాజకుమార్, రాజేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మహధర్నాకు భారీగా తరలి రావాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య**

చిట్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



సింగరేణి బొగ్గుగనులను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో తలపెట్టనున్న మహధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య పిలుపునిచ్చారు. పిఎం నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జరుగుతున్న మహధర్నా కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మల్లయ్య పిలుపునిచ్చారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



కేటికే 1వ గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ గని మేనేజర్ వెంకట్రావుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐటియుసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికులు ధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను వారు వినతిలో విన్నవించారు. కావున వెంటనే సమస్యలను పరిష్కరింపజేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గంగసరపు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్, బి.కొమురయ్య, వసంత్, శాంభ, నవీన్, శివ, నరేష్, మల్లేష్, పాండే. రవి, నాగార్జున, శ్రీనివాస్, సంజీవరావు, సమ్మయ్య, తిరుపతి, రాజయ్య, మొగిలి, ఫిట్ కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గనులపై టిబిజికెఎస్ సైరన్ సభలు

భూపాలపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



బిఆర్ఎస్, టిబిజికేఎస్‌ల ఆద్వర్యంలో ప్రధాని రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సింగరేణి ప్రయివేటీకరణను వ్యతిరేఖిస్తూ నేడు శనివారం నిర్వహించ తలపెట్టిన జంగ్‌సైరన్ మహధర్నాలో సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనాలని శుక్రవారం ఏరియాలో వివిధ గనులపై ప్రచార సభలను టిబిజికేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ప్రచార సభలలో కేటికే-1లో ఏరియా ఇంచార్జ్ ఏబూసీ ఆగయ్య, నర్సింగరావు, చక్రవాణీ, సదానందం, ఫిట్ కమిటీ నాయకులు కొచ్చెర్ల రవి, అసరి శ్రీనివాస్, కిషన్, గోల్కోండ రాజు. కేటీకే-6లో మంద సంపత్, బి.కుమారస్వామి, కేటీకే-8లో బడితేల సమ్మయ్య, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్‌చందర్, ఓసీ-2లో సజ్జనపు స్వామి, సమ్మిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# బొగ్గుగనుల చట్టపరమైన వేలాన్ని రాజకీయం చేయొద్దు

**- సింగరేణి మనుగడకే ప్రమాదంగా మార్చుతున్న టీబీజీకేఎస్**

**- బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్**



*కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:* బొగ్గుగనుల చట్టపరమైన వేలాన్ని రాజకీయం చేస్తూ సింగరేణి మనుగడకే ప్రమాదంగా మార్చుతున్న టీబీజీకేఎస్ అధికార సంఘం ఒకసారి ఆలోచించాలని, రాష్ట్ర ప్రభుత్వం దాని అనుబంధ కార్మిక సంఘం రాజకీయ స్వార్థంతో సింగరేణి కోసం పోరాటం చేస్తున్నట్టు దుష్ప్రచారంతో కార్మికులను, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ ధ్వజమెత్తారు. బీఎంఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన సెంట్రల్ వర్క్‌షాప్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటీకరణపై ద్వంద వైఖరితో రాజకీయ స్వార్థంతోకార్మికులను, రాష్ట్ర ప్రజలను గౌరవ మంత్రి కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని, వామపక్ష సంఘాలు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అడుగులకు మడుగులు నొక్కడం శోచనీయమన్నారు. సింగరేణి సంస్థ వాస్తవ పరిస్థితి నుంచి కార్మికుల దృష్టి మరల్చడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సింగరేణి ఆర్థిక సంక్షోభంతో కార్మికులకు జీతాలు ఇవ్వాలన్నా కాంట్రాక్టులకు బిలన్స్ పేమెంట్ చేయాలన్నా బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పుల ద్వారా చెల్లిస్తున్నారని, సింగరేణికి వేల కోట్లు లాభాలు వస్తున్నట్లు ప్రకటన చేస్తున్నారు తపన పది వేల కోట్ల అప్పుల ఊబిలో ఎందుకు ఉందో గౌరవ మంత్రి, వామపక్ష సంఘాలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి సుమారు వడ్డీతో రూ.25 వేల కోట్లు బకాయిలను చెల్లించకుండా సింగరేణిని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేసినటువంటి ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని పేర్కొన్నారు. కోలిండియాలో కాంట్రాక్టు కార్మికులకు రోజువారి వేతనం రూ.930 చెల్లిస్తుంటే సింగరేణిలో కేవలం రూ.430 ఇస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో 2019 నాటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న కావాలని కాలయాపన చేసూనత ఓటమి చవిచూస్తామనే భయంతో ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా చట్టవిరుద్ధంగా అధికారం చెలాయిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జీవీ కృష్ణారెడ్డి, ఉట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## నిరాశ్రయులైన వారిని అధికారులు ఆదుకోవాలి : కొత్వాల

*పాల్వంచ, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులను వెంటనే ఆదుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. వర్షాల వల్ల స్థానిక అల్లూరి సెంటర్ కేఎస్‌పీ రోడ్ పక్కన ఉన్న కేటీపీఎస్ గోడ కూలిపోయి చెట్లు విరిగి పడి 8 ఇళ్లు , షెడ్లు కూలిపోయాయి. దీంతో ఆయన బాధితులను పరామర్శించారు. తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. వారికి వెంటనే నిత్యావసరాలు అందించాలన్నారు., ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వై.రమణమూర్తి నాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు

*మంచుపల్లి, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్ సీఎస్ఐ సెయింట్ పీటర్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టేట్ చైర్మన్ ఏసుబాబు



మాట్లాడుతూ... దేవుడు మానవాళి పాపాల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి త్యాగం చేశాడని, ప్రతీ ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని తను శిలువలో బలి అయ్యాడని అన్నారు. ఆయన చివరిసారిగా కూడా తండ్రి వీరికేమీ తెలియదు... వీరిని క్షమించు అని ప్రార్థించారే తప్ప తనకు ఎందుకు శిలువ వేస్తున్నారని కూడా అనలేదని అన్నారు. అలాంటి ప్రేమమూర్తి మనందరి కోసం బలయ్యారని, అందరూ ఆయన చూపిన మార్గంలోనే నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ సెక్రటరీ రవి రత్నరాజు, మేరీ , సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు గిఫ్టులు పంపిణీ



*కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:* సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ కార్యాలయంలో కార్పోరేట్ సీఈఆర్ క్లబ్‌కు సంబంధించిన గిఫ్టులను సీఈఆర్ క్లబ్ డైరెక్టర్ ఎస్‌కే గౌస్ నేతృత్వంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు అందించారు. సీఈఆర్ క్లబ్ మెంబర్లకు వీటిని అందిస్తున్నామని, ప్రతీ నెలా క్లబ్‌కు సంబంధించి రూ.4 కట్ అవుతున్నాయని, అందుకు సంబంధించినవే ఈ గిఫ్టులని అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల నరసింగం, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి ఆర్థిక సాయం

*జూలూరుపాడు, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పక్షవాతంతో ఇంటికే పరిమితమైన మిత్రుడు మెరుగు హనుమంతరావుకు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు తోటి మిత్రులు. జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 98-99 బ్యాచ్ పదవ తరగతి మిత్రుడు మెరుగు హనుమంతరావు గత కొంత కాలం క్రితం ప్రమాదంలో తీవ్రంగా గాయపడి పక్షవాతంతో బాధపడుతున్నారు. తోటి మిత్రులు స్పందించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో ఆర్థికంగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, ఎదులాపురం నరసింహారావు, కొలిపాక సురేష్, పెండానయల నరేష్, పోలూరి నరేష్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో అడుగుపెట్టే నైతికహక్కు మోడీకి లేదు

*కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేస్తున్న మోడీకి ఈ రాష్ట్రంలో పర్యటించే నైతిక హక్కు లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణకు తీరని అన్యాయం చేశారన్నారు. తెలంగాణకు గుండెకాయ అయినటువంటి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయబోనని చెప్పినే నాలుగు గనులను ప్రైవేటీకరణకు చర్యలుపూనుకున్నారని, ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి తెలంగాణ ప్రజలను, సింగరేణి కార్మికులను మోసం చేయడమేంటని ప్రశ్నించారు., హైదరాబాద్ పర్యటన నిరసనగా మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నల్లబానయడ్జీలు, నల్ల దుస్తులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## కారుణ్య నియామకపత్రాలు అందజేత

*కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:*



సింగరేణి కార్పోరేట్ ఏరియా నుంచి కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్‌వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు శుక్రవారం జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా ఉత్తర్వులను అందించారు. సీఎం కేసీఆర్, సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల్లో భాగంగా ఈ రోజు ఇద్దరికి నియామక పత్రాలు అందించామని, సింగరేణిలో ఉద్యోగం రావడం చాలా అదృష్టమని, నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. అంతర్గతంగా కూడా చాలా అవకాశాలుంటాయని అన్నారు. డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీనియర్ పీవోలు సుశీల్‌కుమార్, గట్టుస్వామి, వెల్ఫేర్ పీఎలు వరప్రసాద్, సింధుశ్రీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం

*కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:* రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన సీఎం కేసీఆర్, విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డిల దిష్టిబొమ్మలను నాంపల్లి రోడ్డుపై శుక్రవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న పాల్గొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు రెండూ పరీక్ష పేపర్ లీకేజీ వైఖరిని ప్రతీ ఒక్కరు ఖండించాల్సిందిగా, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ప్రభుత్వాలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.






## అగ్నిబాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ధర్మారం కొత్తగూడెం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు దుమ్ముగూడెం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ధర్మారం కొత్తగూడెం గ్రామంలో అగ్నిప్రమాదం సంబవించి కారం నాగమ్మ, కారం మంగరాజు, కారం లక్ష్మీపతి, కారం వెంకటేష్‌లకు చెందిన నాలుగు పూరిండ్లు అగ్నిప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైన సంగతి పాఠకులకు తెలిసిందే. కాగా దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను కలిసి వారిని నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని అందించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ పరంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని వారు బాధితులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, సర్పంచ్ తెల్లం రామకృష్ణ, మడకం నాగేంద్రబాబు, దామెర్ల శ్రీనివాస్, తంత్రపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ములకపాడు పంచాయతీలో ఉన్న కేయిన్‌పేట సీఎస్ఐ చర్చిలో క్రిస్టియన్‌లు శుక్రవారం ప్రత్యేక



పార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తును సిలువ వేసిన సమయంలో పలికిన మాటల గురించి చర్చి ఫాస్టర్ సీ.హెచ్.సుభాకర్ క్రిష్టియన్‌లకు సందేహం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ సీనియర్ నాయకులు వై.రవికుమార్, వై.వంశీ, వై.సాయికృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కారం పుల్లయ్య క్రిష్టియన్‌లకు చర్చి వద్దకు వెళ్ళి గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, జీ.కిషోర్, ఈ.రమావరకుమార్, పలువురు సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



యేసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని మానవాళి పట్ల ప్రేమ, కరుణ, శతృవుల పట్ల క్షమాభిక్ష ఆశామంతటి సహానం, అవధులు లేని త్యాగం, జీసస్ క్రైస్ట్ యొక్క చిహ్నాలు అని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని పలు చర్చిల్లో జరుగుతున్న ప్రార్థనల్లో పాల్గొని గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకట రమణారెడ్డి, దర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్స పురం గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. దుమ్ముగూడెం మండలం మంగువాయి బాడువ గ్రామానికి చెందిన పరిసిక జంపన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. దీంతో అతని కాళు విరిగింది. శేతగ్రాతుడిని 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బండి సంజయ్‌కు బెయిల్ పట్ల బిజేపీ నేతల హర్షం

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక యుబి రోడ్ సెంటర్ నందు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి బెయిల్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ని కుతంత్రాలు పన్నిన ధర్మమే గెలిచిందని, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్‌ను పక్కదారి పట్టించేందుకు బండి సంజయ్ మీద టెన్త్ పేపర్లు లీక్ పేరిట అక్రమ అరెస్టు చేసిన చివరికి న్యాయస్థానంలో ధర్మమే గెలిచిందని, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఇచ్చి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ట్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో జవ్వాది కుటుంబం

చర్ల ప్రభాతవార్త:



పేద విద్యార్థులకు, నిరుపేదలకు సేవ చేయడంలో జవ్వాది కుటుంబం ముందు వరసలో ఉంటుందని కొమరం భీం విద్యార్థి నిలయం బాధ్యులు శోభన్ అన్నారు. శుక్రవారం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయంలో విద్యార్థులకు సీనియర్ జర్నలిస్ట్ జవ్వాది మురళీకృష్ణ రూ.10,500 విలువగల ఎనిమిది పరుపులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. అనంతరం దాత జవ్వాది మురళీ మట్లాడుతూ.. ఇటీవల పాఠశాలను సందర్శించిన సందర్భంలో చెక్క మంచాలపై విద్యార్థులు పడుకోడాన్ని చూసి వారికి పరుపులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న వారికి నిరుపేద విద్యార్థులకు, పేదలకు సేవా కార్యక్రమాలను చేస్తూ ఆర్థిక చేయూత అందిస్తున్నామని ఆయన అన్నారు. కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు పరుపులను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గత ఏడాదిన్నర సంవత్సరంలో పేద విద్యార్థులకు, క్రీడాకారులకు, గోదావరి వరద బాధితులకు 3 లక్షలకు పైగా ఆర్థిక సహాయం చేసామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యుడు శ్రీనివాసరావు, పటేల్ వెంకటేశ్వర్లు, రాంలక్ష్మణ్, కొమరంభీమ్ విద్యార్థి నిలయం బాధ్యులు సూర్యనారాయణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష

సారపాక ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాలుగా ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో టాప్ టెన్ కాలేజ్‌లో సీట్లు సాధిస్తున్న స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో మే లో జరగబోయే ఎంసెట్ ప్రవేశ పరీక్ష వ్రాయబోయే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఈ ఎంసెట్ మోడల్ పరీక్షను భద్రాద్రి జిల్లా స్థాయిలో ఈనెల 9వ తేదీన ఆదివారం ఉదయం 9గంటలకు బ్రిలియంట్ కాలేజ్ సారపాక నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ కాలేజ్ చైర్మన్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంసెట్‌కు అప్లై చేసి మేలో పరీక్ష రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బిఎన్ఆర్ తెలిపారు. ఈ మోడల్ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ మోడల్ పరీక్ష వ్రాయు విద్యార్థులు ఒక రోజు మందుగా తమ పేర్లను నమోదు చేసుకోగలరు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఫోన్ నెంబర్: 9866283566, 9705137128లకు సంప్రదించగలరు.

## ప్రార్థన మందిరాల్లో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంప హాడ్ మండలం లోని చర్చిలలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు న్విహించారు. సర్వ మానవాళి కోసం యేసు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందిన రోజును పురస్కరించుకొని ఆయన ప్రార్థన మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ప్రత్యేక గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా భారత దేశ రక్షణ కొరకు, ప్రపంచంలో శాంతి వర్ధిల్లాలంటూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా సిలువపై యేసుక్రీస్తు ప్రభువువ పలికిన ఏడు మాటలను ఆయా ప్రార్థన మందిరాలలో ప్రత్యేకంగా బోధించారు. బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్, సారపాక, మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, సోంపల్లి, పినపాక పట్టీనగర్, రెడ్డి పాలెం, ఇరవెండి తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు.

# గోవు ప్రాముఖ్యతపై గో విజ్ఞాన పరీక్ష

**- ఈనెల 12వరకు ఆన్‌లైన్లో**

**తెలుగు, హిందీ, ఆంగ్ల**

**భాషల్లో నిర్వహణ**

**- గో సేవా విభాగం జిల్లా బాధ్యులు**

**కడవెండి వేణుగోపాల్**

ఖమ్మం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:
ఔషధ గని గోవు యొక్క ప్రాముఖ్యత, అవశ్యకతపై ఏప్రిల్ 12 వరకు ఆన్‌లైన్లో గో విజ్ఞాన పరీక్షను నిర్వహిస్తున్నట్లు గో సేవా విభాగం ఖమ్మంజిల్లా బాధ్యులు డాక్టర్ కడవెండి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ గోవుల వైజ్ఞానిక విశేషాలు, ప్రత్యేకతలు, ధార్మిక, వైదిక విజ్ఞానం, ఆరోగ్యం తదితర విషయాలపై ప్రభావం, ప్రపంచంలో నేటి అవశ్యకతల గురించి తెలుసుకోవడానికి ఈ పరీక్షలో భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా ఈ పరీక్షలో మాధ్యమిక తరగతుల నుండి విశ్వవిద్యాలయాల్లో చదివిన విద్యార్థులు, యువకులు, మహిళలు, ఉద్యోగస్తులు, ఇతర దేశాల దేశాల వారు సైతం పాల్గొనవచ్చని అన్నారు. ఏప్రిల్ 12 వరకు జరిగే ఆన్‌లైన్ పరీక్షల్లో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మల్టీపుల్ చాయిస్‌తో 60 ప్రశ్నలలో ఉంటుందని, ఉత్తీర్ణులైన వారికి ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందరు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటంలో తెలంగాణ గో సేవా విభాగం తనవంతుగా కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్షలో చదువుకున్న ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆన్‌లైన్ పరీక్ష కొరకు జీవోయువిజివైఎన్.ఇన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి చైతన్య కిషోర్, శ్రీకృష్ణ గోశాలకు చెందిన ఆరుట్ల శ్రీరామ్, వెంకటేశ్వర గోశాలకు చెందిన కేస హనుమంతరావు, నవీన్, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## తలసేమియా చిన్నారులకు రక్తదాన శిబిరం

ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తలసేమియా చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డి. నారాయణమూర్తి, సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి మాట్లాడుతూ.. మే 7న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా డే నిర్వహిస్తున్నామన్నారు. దానిలో భాగంగా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఈ నెలరోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. 13 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పాటు తదితర జిల్లాల్లో తలసేమియాపై సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతూనే చిన్నారులను కాపాడుకునేందుకు రక్తదాన శిబిరాలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని, రక్తదాతలకు తమ సంస్థ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉదయ్ భాస్కర్, అనిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అవతార్ మెహర్‌బాబా షష్టిపూర్తి ఉత్సవాలు

**- నేడు..రేపు స్వర్ణభారతి కళ్యాణ**

**మండపంలో వేడుకలు**

**- ట్రస్ట్ చైర్మన్ రామచంద్రయ్య**

ఖమ్మం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:
అవతార్ మెహర్‌బాబా షష్టిపూర్తి ఉత్సవాలు ఏప్రిల్ 8,9 తేదీలలో స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపం ఖమ్మం నందు జరుగుతాయని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని ట్రస్ట్ చైర్మన్ ఆర్. రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భగవంతునిగా, మానవునిగా, ఆధ్యాత్మిక సాధకునిగా, ప్రభువుగా, భగవత్ వేకునిగా, అవతారునిగా అనేక పాత్రలలో ఆయా



జీవితములను ఆదర్శప్రాయంగా జీవించారన్నారు. భగవంతుడు మాత్రమే సత్యమని, ప్రతి మానవుడు భగవంతుడేనని, కానీ ప్రతి మానవుడు అనుభవ పూర్వకంగా భగవంతుడు కావల్సి ఉందనీ, అందుకు మానవ రూపంలో ఉన్న భగవంతుని ప్రేమించడం ద్వారా మానవుడు భగవంతుడు కాగలడన్నారు. ప్రతి యుగంలోనూ అవతరిస్తూ వున్నది భగవంతుడేనని, అవతారుడు కూడా ఒకడేనని, లోకానికి సత్యప్రేమ సందేశాలను ఇచ్చారని తెలిపారు. అవతార పురుషుడొక్కడే నన్న సత్యాన్ని ప్రపంచ మతాలన్నీ గ్రహించి వర్తమాన యుగావ తారుడైన మెహెర్‌బాబను ప్రేమిస్తున్నారని అన్నారు. మౌనంలోనే తన విశ్వ కార్యక్రమం ముగించుకొని 1969 జనవరి 31న మహా నిర్యాణం పొందారన్నారు. ఈ ఉత్సవంలో జాతి, మత, కుల ప్రసక్తి లేకుండా దైవ ప్రేమికులంతా పాల్గొనాలన్నారు. నేటి ఉదయం 11:30 గంటలకు మహారాష్ట్ర అహ్మదానగర్‌కు చెందిన అవతార్ మెహెర్‌బాబా అంతర్జాతీయ ట్రస్ట్ చైర్మన్ ఫెరమ్‌రోజ్ మిస్త్రీతో విలేకరుల సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ట్రస్ట్ కోశాధికారి సీతారాం, ట్రస్ట్ కార్యదర్శి ఉమాదేవి, సభ్యులు కోటేశ్వరరావు, రవి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ రెండో జోన్‌కు

## ఏప్రిల్ 30 వరకు నీరివ్వండి

**కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించండి**

**రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంత్‌రావు**

ఖమ్మం ,ప్రభాతవార్త :



నాగార్జునసాగర్ రెండో జోన్ పరిధిలోని ఆయకట్టకు ఈనెల 30 వరకు సాగునీరందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెండో జోన్ పరిధిలో మొక్కజొన్న, వరి ఇతర పంటలకు సాగునీరు అవసరం ఉందని, పంటలు ఆలస్యంగా వేయడం వలన సాగునీటి అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. వానాకాలం పంటల్లో సరైన దిగుబడి రాక రైతులు నష్టపోయారని ఇప్పుడు ఇప్పుడు వేసంగిలో సాగు చేసిన పంటలకు పూర్తిస్థాయిలో నీరందిస్తే, రైతులకు ఉపయోగ ముంటుందని ఆయన తెలిపారు. వాస్తవ పరిస్థితులను గమనించి ఈనెలాఖరు వరకు సాగునీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయాలలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని హేమంత్‌రావు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం చేస్తే రైతులు దళారులను నమ్మి నష్టపోయే ప్రమాదం ఉందని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల కోసం ఆందోళనలు చేస్తే కేసులు పెడుతున్నారని ఇటు వంటి వైఖరిని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కదాదలో రైతులపై నమోదు చేసిన కేసులను తక్షణ ఉపసంహరించుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలకు సంబంధించిన అధికారం యంత్రాంగం రైతులకు అండగా నిలవాలని హేమంతరావు కోరారు.

# డాక్టర్ బండ్ల వీరేశ్వర్ కన్నుమూత

**- అశ్రునయనాల మధ్య**

**ఖమ్మంలో అంతిమయాత్ర**

**- ప్రజల మన్ననలు పొందిన**

**డాక్టర్ వీరేశం**

**- ప్రేమ వాత్సల్యానికి**

**చిరునామా ఆయన**

**- సంకల్ప హాస్పిటల్..**

**మాతృశ్రీ హాస్పిటల్ చైర్మన్‌గా**

**మంచి గుర్తింపు**

**- డాక్టర్ బండ్ల వీరేశ్వర్‌కు**

**ఖమ్మం ప్రజల కన్నీటి వీడ్కోలు**

ఖమ్మం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:
డాక్టర్ బండ్ల వీరేశ్వర్ ఇకలేరు. ప్రజా సంగ్రామంలో మచ్చుతునకగా పేరు గడించిన వీరేశ్వర్ తుదిశ్వాస విడిచారు. వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించిన ఆయన ఈ లోకం నుంచి వెళ్ళిపోయారు. సంకల్ప హాస్పిటల్, మాతృశ్రీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వీరేశ్వర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో వరమపదించారు. వైద్యరంగంలో



మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం, సిస్టర్ సంకల్ప హాస్పిటల్‌ను స్థాపించి చైర్మన్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ వీరేశ్వర్ ఆకస్మిక మృతి వైద్య రంగానికి తీరని లోటు. అందరి హృదయాల్లో చిరస్మరణీయమనైన ముద్ర వేసుకుని చిన్నాపెద్దలతో కలుపుగోలుగా ఉంటూ, ప్రేమ, అప్యాయతలకు కేరాఫ్‌గా నిలిచిన డాక్టర్ వీరేశ్వర్ ఇకలేరు అనే చేదువార్తను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో బ్రెయిన్ డెడ్ అయి అనంత లోకాలకు డాక్టర్ వీరేశ్వర్ వెళ్లడం బాధాకరం. అందరితో నవ్వుతూ పలకరిస్తూ.. మానవీయత, దానవీయతకు నిలువుటద్దంగా ఆయన సౌమ్యత, ప్రేమ వాత్సల్యం ఖరీదు కట్టలేనిది. వైద్య సేవలను



నిరుపేదలకు రాయితీల అంశంలో కూడా వారిని గుర్తించి ఆదుకున్న సందర్భాలు అనేకమని చెప్పవచ్చు. వైద్య సంస్థలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి నిరుపేద ప్రజలకు తమ సంస్థలు అండగా ఉన్నాయని చెప్పడమే లక్ష్యంగా కొన్ని జిల్లాల్లో వైద్య సంస్థలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న విషయం విధితమే. ఆయన మరణం వైద్య రంగానికి తీరని లోటని వైద్యులు, ప్రజలు పేర్కొంటున్నారు. డాక్టర్ వీరేశ్వర్ అంతిమ శోభాయాత్ర ఖమ్మంలో రాత్రి అశ్రునయనాల మధ్య కొనసాగింది. సిస్టార్ సంకల్ప హాస్పిటల్ వద్ద వీరేశ్వర్ భౌతికకాయాన్ని ఉంచి వైద్యులు, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు. భౌతికకాయాన్ని ఐఎంఏ హాల్‌కు తరలించారు. తోటి సహచర వైద్యులు, వైద్య సిబ్బంది కన్నీటి నీరాజనాలు పలికారు. ఆయన భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. తోటి సహచర మిత్రుడు ఇక లేరన్న చేదు నిజాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు కన్నీటి పర్యంతమై తుది వీడ్కోలు పలికారు.

## పిన్నవారి వీధికి చేరుకోన్న శ్రీగోవిందరాజస్వామి రథోత్సవం

### స్వాగతం పలికిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: శ్రీ గోవిందరాజస్వామి వారి పెద్ద రథోత్సవం నగరం పురవీధులలో భక్తులకు దర్శనమిస్తూ కన్నుల పండుగగా జరుగుతున్న స్వామివారి రథయాత్రలో భాగంగా రెండో రోజు పిన్నవారి వీధికి చేరుకోగా స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఘన స్వాగతం పలికి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న రథయాత్రకు నీరాజనాలు పలికారు. కార్య క్రమంలో పాల్గొంటున్నటువంటి కళాకారుల బృందానికి మహిళలకు జాకెట్ ముక్కలు, పురుషులకు కండువాలతో సన్మానించి, రథయాత్రలో వస్తున్న ముదిరాజ్ రథసారథులకు సాదరంగా స్వాగతిస్తూ అనాదిగా వస్తున్న సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ చింతాకుల సునీల్‌ను మర్యాదపూర్వకంగా సతకరించారు. గత కొన్ని ఏండ్ల నుండి తమ వీధి గుండా వెళ్తున్న రథయాత్ర వల్ల స్థానిక ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉంటున్నారని గందె నవీన్‌కుమార్‌గుప్తా, విశ్వసిస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై



ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గిర్మాజీపేటలో గోవిందరాజు స్వామి పెద్ద రథోత్సవం పురవీధుల గుండా అంటే నిత్యం ప్రజలు నడిచే దారి గుండా రథయాత్ర చేయడం మా పూర్వీకుల నుండి మాకు మాత్రమే సాధ్యమని అది మాకు గోవిందరాజస్వామి ఇచ్చిన వరమని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీవరియోగుల శ్రీనివాసస్వామి, వరయోగుల లక్ష్మణస్వామి, ముదిరాజ్ పెద్దలు, ఇప్ప ఆదినారాయణ, వరశు శ్రీనివాస్, సంగినేని శ్రీనివాస్, సంగినేని గోవిందు, చింతాకుల రాధాకృష్ణ, నరహరి వంశీ, సాగర్, ఈశ్వర్, శివ, అరుణ్, చింటు, నారాయణ, ప్రభాకర్, ఈశ్వర్, నరసింహ, ధనుష్, సత్యం, కుమార్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# కోట్ల నిధులు ... ప్రగతి వెలుగులు ...!!

**మండలంలో ఇంటింటా పేదల పరామర్శ**
**అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి**
**పేదలకు పెద్దపీట వేయడమే లక్ష్యంగా పనులు**
**రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహేంద్రాచారిని పరామర్శ**
**ఉత్తమ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తంకు సన్మానం**
**ప్రజాబలమే బీఆర్ఎస్‌కు కొండంతా అండగా ఉంటుంది**
**జడ్పీవైస్ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి**

తాడ్వాయి, ప్రభాతవార్త : మారుమూల గ్రామాల అభివృద్ధి చేసేందుకోసం కేసిఆర్ ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని దీంతో ప్రగతి వెలుగులు అందిస్తున్నామని జడ్పీవైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా తిరిగి పేదలను కలుసుకుని పరామర్శించారు. అంతేకాకుండా అధికారుల ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పేదలకు పెద్ద పీట వేసే విధంగా లక్ష్యంగా



అంతేకాకుండా కార్యకర్తలు, నాయకులు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామాలలోకి తీసుకువెళ్ళి ప్రజలకు అవగాహన చేయించాలన్నారు.

**సీనియర్ నాయకురాలు రాజశ్రీతో నాగజ్యోతి మాటమంతి**

కాటాపురం గ్రామస్తురాలు ముందాటి రాజశ్రీ పార్టీ సీనియర్ నాయకురాలు ఇంటికి వెళ్ళి మాట్లాడారు. పార్టీ కోసం పాటుపడిన సేవలను గుర్తుచేశారు. అంతేకాకుండా రాజశ్రీ ఆమె భర్త శ్రీనివాస్ ఎంతో త్యాగం చేశారని, అధిష్టానం నిర్ణయం మేరకు కట్టుబడి పనిచేశారని ఆమె అనుభవాలే తాను స్వీకరించి ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలలో టిక్కెట్ వస్తే ఏ విధంగా ప్రజల సానుభూతి



పనులు చేస్తున్నామని ఆ విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన టీఆర్ఎస్ మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు కాటాపురం గ్రామస్తుడు పల్లెర్ల మహేంద్రాచారి ఇంటిని సందర్శించి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పొందాలనేది మాట్లాడారు. సర్పంచ్ నుండి జడ్పీటీసీ ఆ తరువాత జడ్పీవైస్ చైర్ పర్సన్ స్థాయి వరకు పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీనియర్‌ల అనుభవాలను మండల పార్టీ అధ్యక్షుడు మండల కమిటీతో పాటు సీనియర్ నాయకుల అనుభవాలను స్వీకరించి అందరితో కలిసి పనిచేస్తానని అభిప్రాయపడ్డారు. అన్ని గ్రామాల ప్రజలను, అన్ని వర్గాల ప్రజలను కలుసుకుని తన సేవలను విస్తృతం చేస్తామని తెలిపారు.

**ఉత్తమ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తంకు సన్మానం**

తాడ్వాయి మండల ఉత్తమ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్న పురుషోత్తంను జడ్పీవైస్ చైర్ పర్సన్, పలువురు సీనియర్ నాయకులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఎన్నో ఏండ్లుగా పాత్రికేయ రంగంలో పనిచేస్తూ ఉన్నత చదువులు చదివి మేధావిగా ఎదిగి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఉత్తమ ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా తాము సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తోటి పాత్రికేయులు కూడా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దండుగల మల్లయ్య, మండల కో.ఆప్షన్ మెంబర్ ధిలావర్‌ఖాన్, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చల్లా రజనీకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆలేటి మైపాల్‌రెడ్డి, అధికార ప్రతినిధి ఆలేటి జైపాల్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బందారు చంద్రయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు రంగు సత్యం, సీనియర్ నాయకులు సయ్యద్‌హుస్సేన్(వహీద్), సీనియర్ నాయకులు దేసోజు కోటయ్య, అప్పాజీ రతన్, మేడిశెట్టి మల్లయ్య, గండు భిక్షపతి, బండెల తిరుపతి, కొంకతి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 'ఏకలవ్య' స్థలం హద్దుల ఏర్పాటు

### పోలీసు బందోబస్తు మధ్య పెన్సింగ్





గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఏకలవ్య ఆదర్శగురుకుల విద్యాలయ భవన సముదాయ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి శుక్రవారం రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిగా అధికారులు దీనిని గుర్తించి గతంలోనే ఏకలవ్య గురుకులం భవన సముదాయం కొరకు కేటాయించగా స్థలాన్ని సంభంధిత అధికారులకు అప్పగించడంలో జాప్యం జరిగింది. ఈలోగా ఆక్రమణలో ఉన్న రైతులు తమ ఆధీనంలో ఉన్న భూములు లాక్కోవద్దంటూ తరచు అడ్డుతగులుతున్న క్రమంలో శుక్రవారం పోలీసుల బందోబస్తు మధ్య స్థలం చుట్టూ ట్రెంచ్ కొట్టించి పెన్సింగ్ ఏర్పాటు చేసారు. ఏకలవ్య గురుకులం కొరకు కేటాయించిన స్థలంలో ప్రస్తుతం 8 ఎకరాలకు శుక్రవారం పెన్సింగ్ ఏర్పాటు చేయించి అధికారులకు అప్పగించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. మరికొంత ప్రభుత్వ స్థలం కూడా ఆక్రమణలో ఉందని, కోర్టు క్లియరెన్స్ తర్వాత ముందుగా కేటాయించిన విధంగా ఆ స్థలాన్ని ఎక్సైజ్, విద్యుత్‌శాఖల వారికి అప్పగించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శు క్రవారం ఉదయం పోలీసులతో కలిసి స్థలం వద్దకు చేరుకున్న అధికారులు ట్రెంచ్ పనిని యుద్ధప్రాతిపదికన ప్రారంభించగా కొంతమంది రైతులు అధికారులతో మాట్లాడేందుకు విఫలయత్నం చేసారు. అప్పటికే పోలీసులను స్థలం చుట్టూ మోహరించి ఎవరినీ లోనికి రాకుండా అడ్డుకున్నారు. ఎస్ఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా డిటి నాగరాజు, ఆర్ఐ మల్లయ్య, గురుకులం అధికారులు పెన్సింగ్ పనులను పర్యవేక్షించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని పలుచోట్ల తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 26వ డివిజన్లో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో చార్బౌలిలోని నోబుల్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందులో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ బాలిన సురేష్‌తో కలిసి ముస్లిం మత పెద్దలతో విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడి మల్లేష్‌యాదవ్, ట్రాఫిక్ సీఐజీ బాబులాల్, మహ్మద్ ఆలీమహ్మద్, కాజాపాషా, ముఖ్య నాయకులు, మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు ఎలకంటి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బహిరంగ సజీవ శిలువ మార్గం





**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం కొత్తలింగాల బాలయేసు మందిరం ఆధ్వర్యంలో విచారణ గురువులు రెవ.రెండ్ మ్యారియో నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన జీసస్ బహిరంగ సజీవ శిలువమార్గం కార్యక్రమం విజయవంతం అయింది. మానవాళి పాప విమోచనకై జీసస్ తన 33వ యేట శిలువపై సజీవ మరణంను పొందడంను పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్దలతో కన్నీళ్ల పర్యంతంతో 12 స్థావరాల మీదుగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ శిలువ మార్గంను నిర్వహించడం జరిగింది. శిలువను తిప్పారపు సుందర్‌రావు తన భుజంపై జీసస్ వేషధారణతో మండుటెండలో మోయడం జరిగింది. వైఎస్ఆర్ టిపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ శిలువ మార్గంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రైస్తవసోదరులతో కలిసి కొంత దూరం శిలువను మోసారు. తొలుత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం శిలువ మార్గంను ఆరంభించడం జరిగింది. శిలువమార్గంలో క్రైస్తవ సోదరులు విరివిగా ఉపవాసాలతో భాగస్వాములు కావడం జరిగింది. జీసస్ మానవాలి పాప విమోచనకై సజీవ మరణం పొందినందున ఆయన సందేశానికి అనుగుణంగా జీవించి పరలోక రాజ్యంను పొందాలని కోరడం జరిగింది. ఉదయం 11గంటలకు ఆరంభమైన ఈయాత్ర మధ్యాహ్నం 2గంటలకు విచార వదనాల మధ్య ముగియడం జరిగింది. విచారణ గురువులు మ్యారియో జీసస్‌పాత్రను పోషించగా భట్టుల పాత్రను క్రైస్తవ సోదరులు పోషించడం జరిగింది. అనంతరం పేదలకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, పగిడిపల్లి కాటయ్య, తిప్పారపు సురేష్, మందుల అనిల్, నూకల కుమారి, హెచ్చు రాంబాబు, జములమ్మ, సులోచన, నిర్మల, ముత్తమ్మ, గుండ్ల రమేష్, నంద్రు వెంకన్న, తడికమళ్ల ప్రసాద్, హెచ్చు నాగరాజు, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన కోరం, మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
ఇటీవల ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి కిమ్స్ హాస్పిటల్ ఖమ్మంలో చికిత్స పొందుతున్న కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన పల్లె వెంకట్రాములును శుక్రవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి మనోధైర్యం కల్పించి మేమున్నామంటూ భరోసా కల్పించారు. వైద్యులను సంప్రదించి వైద్యం గురించి ఆరా తీశారు. మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఫత్తేమహ్మద్, మడుగు సాంబమూర్తి, రావూరి సతీష్, బోళ్ళ సూర్యం, శేఖర్, పల్లె ఉపేందర్, నవీన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇల్లెందు ఎమ్మెల్యే శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇల్లెందు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని ఐతా పంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం





సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సవాలతో రంజాన్‌ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇస్లాం మతంలో రంజాన్ మాసంకు విశేష ప్రాధాన్యత ఉందని, ధాన ధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, కఠినమైన దీక్షలతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెబుతుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముస్లిం మైనార్టీలకు సంక్షేమ రంగంలో పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ముస్లింల షాదీ ఖానా కొరకు స్థలాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఇఫ్తార్ విందులో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, మండల కోఆప్షన్ సభ్యుడు ఘాజి, ముస్లిం మత పెద్దలు హబీబ్, ముతవల్లి, కౌన్సిలర్ ఆజాం, మహమ్మద్ మసూద్ రబు, మైనార్టీ సభ్యులు నయీమ్, పాషా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ఉమాదేవి, వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, గిన్నారపు రాజేశ్, యలమద్ది రవి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



**ఖిలావరంగల్, ఏప్రిల్07, ప్రభాతవార్త**
రాష్ట్రంలో జరుగుతున్న పేపర్ లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని యంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య సమా వేశంలో మాట్లాడుతూ. టిఎస్‌పిఎస్‌పి పరీక్షలతోపాటు పదొవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల లికెజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో కోటి ఆశలతో ఉద్యోగాలు చేస్తామని నిరుద్యోగులు కలలుకంటూ 2014నుండి ఇప్పటి వరకు ప్రతి పరీక్షకు సన్నదమవుతూనే ఉన్నారని, వారి కలలు సాకారంచేసుకునేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ లికేజీలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వాహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దరాపు రమేష్, గడ్డం నాగార్జున, పోతుగంటి కాశీ, సావిత్రి, బండారి చిరంజీవి, నర్ర ప్రతాప్, జన్ను రమేష్, బాను, పిట్టల సాయికుమార్, గడ్డం రాజు, ప్రణయ్, రామ్మోహన్ పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ల పర్యటన




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ జి.వెంకటేశ్వరరెడ్డిలు శుక్రవారం పర్యటించారు. ఏరిఆయలోని జేకే ఉపరితలగని వ్యూపాయింట్ నుంచి గనిలోని పని ప్రదేశాలను పరిశీఇంచారు. జేకే-5 గనిలో మిగిలి ఉన్న బొగ్గు నిక్షేపాల విలువల గురించి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు రక్షణతో కూడి ఉత్పత్తిని, సాధించి సంస్థ పురోగతికి పాటు పడాలని తలెఇపారు. జీఎం కార్యాలయంలో నూతన జేకే ఓసీ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్లు కిషన్, నాగ రమేష్, మైన్ సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ మాయంపై సమగ్ర విచారణ చేపట్టాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
సింగరేణిలో రూ.60 లక్షల విలువైన కాపర్ కేబుల్ మాయమైన విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని టీఎంఆర్‌పీఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షులు టేకుమట్ల దుర్గాప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర హోం శాఖ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రులకు, సీబీఐ అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. చోరీ విషయమై సంగరేణి అధికారులు ఇప్పటి వరకు నోరు మెదపకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే సింగరేణి అధికారులు విచారణ చేపట్టి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సులానగర్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం సులానగర్ ఆర్‌సీఎం చర్చిలో శుక్రవారం ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిలువ మార్గం ఊరేగింపును సులానగర్ గ్రామంలో చేశారు. చర్చి ఫాదర్ తుంపాటి ఆగస్టీన్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మానవాలి పాప పరిహారార్థమై ఏసుప్రభు సిలువ మీద మరణించారని, సిలువ మీద మరణించే సమయంలో ఏడు మాటల్ని పలికారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు ఉండేటి బసవయ్య, ఆంతోటి నాగేశ్వరరావు, ఉండేటి ఇర్మియా, పల్లెం సురేష్, బల్లెం బిక్షం, కొప్పుల ప్రానిసస్, కర్లపూడి నారాయణ, చింతమల్ల రాములు, కర్లపూడి బాబూరావు, డాక్టర్ రాజు, చింతమల్ల పుల్లయ్య, గుమ్మడి కొమరయ్యలు పాల్గొన్నారు.

## సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**మధిర,ఏప్రిల్7ప్రభాతవార్త**
ఈనెల 14,18.25 తేదీలలో నిర్వహించనున్న సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కనకపూడిఅనిల్, వెంకటేష్‌లు కోరారు. ఈనెల 14న మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, 18న సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, 25న పాలేరు, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మంరూరల్‌లలో క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాంపుకు హాజరయ్యేవారు స్లాట్‌బుక్ చేసుకుని, క్యాంపు నిర్వహించే రోజున ఆధార్‌కార్డుతో పాటు పాస్‌పోర్ట్‌సైజు ఫొటోలను, దివ్యాంగుల మెడికల్‌రిపోర్టులను తీసుకుని హాజరుకావాలని కోరారు.

# ఉపవాసాలతో క్రైస్తవ సోదరుల ప్రార్థనలు





**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కామేపల్లి మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో నిర్వహించారు. లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప విమోచనకై 33వ యేట శిలువపై సజీవ మరణంను పొందడంను పురస్కరించుకుని గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు సా ంప్రదాయబద్దంగా ఉపవాసాలతో విషాద వదనంతో నిర్వహించడం జరిగింది. ప్రధాన కార్యక్రమం కొత్తలింగాల బాలయేసు మందిరం, కామేపల్లిలోని సిఎస్ఐ, గోపాలపురం నిరీక్షణ ప్రార్ధన మందిరం, కల్వారి గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలలో జరిగింది. క్రైస్తవ సోదరులు భారీసంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించడం జరిగింది. ప్రార్దనలకు హాజరైన క్రైస్తవ సోదరులకు విచారణ గురువులు మ్యారియో, ఫాస్టర్లు ప్రతాప్, ఎన్నమాల శ్యాంసుందర్, ఫాస్టర్ జెల్లా దేవమణి, మేరీ గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్యపరచడం జరిగింది. వైఎస్ఆర్ టిపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ పాల్గొని అన్నదానం నిర్వహించారు. కొత్తలింగాల బాలయేసు మందిరం విచారణ గురువులు రెవ. రెండ్ మ్యారియోను శాలువా కప్పి సత్కరించారు. ఈ వేడుకల్లో సంఘపెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, తిప్పారపు సుందర్‌రావు, సురేష్, ఆంతోటి అచ్చయ్య, డి. సుందరం, ఎన్నమాల డానియేలు, ఆర్. రాంమూర్తి, జల్లి శాంతమ్మ, జల్లి రాములు, గంట మోషె, మేరీ, శ్యామ్, జల్లి వెంకన ్న, ఎన్నమాల సుశీల, కాళంగి చెలమయ్య, వై. జ్ఞానమ్మ, బి. జీవరత్నం, దోమల బాలశౌరి, సరస్వతి, నిర్మల, పద్మ, మందుల అనిల్, నూకల కుమారి, హెచ్చు రాంబాబు, జములమ్మ, సులోచన, నిర్మల, ముత్తమ్మ, గుండ్ల రమేష్, నంద్రు వెంకన్న, తడికమళ్ల ప్రసాద్, హెచ్చు నాగరాజు, మల్లిఖార్జున్ పాల్గొన్నారు. కాగా గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీ సూర్యతండాలోని సలోమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రైస్తవ

# పలువురిపై చీటింగ్ కేసు- రూ.2.5 లక్షలు నగదు రికవరీ

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:** మండలంలోని ఎదురుగడ్డకు చెందిన పలువురిపై చీటింగ్ కేసును లక్ష్మీదేవిపల్లి పోలీసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్సై ప్రవీణ్ వెల్లడించారు. అనిశెట్టిపల్లి గ్రామానికి చెందిన జల్లారపు గిరిప్రసాద్‌కు తన బామ్మరినద ఎదురుగడ్డకు చెందిన ఉపసర్పంచ్ వినోద్ గత నెల 18వ తేదీన ఫోన్ చేసి తన స్నేహితులు అనిశెట్టిపల్లికి వస్తున్నారని, వారికి ఎక్కడైనా రూం చూపించమని అడుగుతాడు. అయితే రూమ్‌లు ఎక్కడా లేవని, తమ ఇంట్లోనిస్టోర్ రూం ఖాళీగానే ఉందని, అక్కడ ఉంచమని గిరిప్రసాద్ చెప్తాడు. అయితే వినోద్ తన స్నేహితులు ఎదురుగడ్డకు చెందిన పాషా, నవీన్, వెంకటేశ్వర్లు, రాంలు అక్కడికి వెళ్తారు. 18వ తేదీన అక్కడ ఉండి తెల్లవారు జామున వారు బయటికి వెళ్లిపోతారు. మద్యాహ్నం తిరిగి ఆ రూమ్‌కి వచ్చే సరికి తమ విలువైన వస్తువు ఒకటి కనపడటం లేదని, అది ఎంతో విలువైందని వినోద్‌కు ఫోన్ చేసి మీ బావ ఇంట్లో మా వస్తువును దొంగిలించారని పాషా చెప్తాడు. వెంటనే వినోద్ తన బావకు ఈ విషయం చెప్పడంతో మద్యాహ్నం సమయంలో వారంతా ఇంట్లో వెతికినా దొరకలేదు. అయితే సదరు పాషా తన స్నేహితులతో కలిసి జల్లారపు గిరి ప్రసాద్‌ను మరుసటి రోజు ఎదురుగడ్డకు పిలిపించి రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పొలాల్లో గిరిప్రసాద్, తన సోదరుడు, తండ్రిని తీసుకెళ్లి మా వస్తువు మాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. తమకు తెలియదంటే తెలియదని చెప్పినా వారు వినిపించుకోకుండా పాషా అనే వ్యక్తి వారిపై దాడి చేసి కొట్టాడు. దీంతో వారు ప్రాణభయంతో చేసేదేమీ లేక రూ. 3 లక్షలు ఇస్తామని చెప్పడంతో వారు రూ. 6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే గిరిప్రసాద్ తన భార్య నగలు తాకట్టుపెట్టి రూ. 4 లక్షలు ఇచ్చాడు. అయితే ఇందులో డబ్బులు పంచుకోవడంలో సదరు వ్యక్తుల మధ్య గొడవ జరిగింది. దీంతో అసలు విషయం బయటపడింది. తాను మోసపోయానని గ్రహించిన గిరిప్రసాద్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్న సమయంలో వారి వద్ద నుంచి రూ. 2.5 లక్షలు నగదును రికవరీ చేశారు.

# సీపీఐ సభ్యులు దేవయ్య మృతి



**చింతకాని, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** నాగిలిగొండ సీపీఐ పార్టీ గ్రామ శాఖ సభ్యులు అద్దంకి దేవయ్య (65) అనారోగ్యంతో మృతి చెందారు. అయిన మరణవార్త తెలుసుకొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి దేవయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ.... అద్దంకి దేవయ్య నాగిలిగొండ గ్రామంలో అంకితభావంతో పనిచేసి పార్టీ నిర్మాణానికి కృషి చేశాడన్నారు. ఎన్ని అటుపోట్లు ఎదురైనా, సీపీఐ పటిష్టతే ధ్యేయంగా నిబద్ధతతో పనిచేశాడన్నారు. పార్టీ ఇచ్చే ప్రతి పిలుపులో చురుకుగా పాల్గొనేదేవయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. దేవయ్య మరణం సీపీఐ నాగిలిగొండ గ్రామ శాఖకు తీరని లోటన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడమే మనం అమరులకిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అద్దంకి దేవయ్య మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సర్పంచ్ చాట్ల సురేష్, మండల నాయకులు పదిమల వెంకటనర్స య్య, మాజీ సర్పంచ్ చాట్ల యేసు, శాఖ కార్యదర్శి కోపెల విజయ్, నాయకులు ఎస్‌కె చిన్నజాన్, పంది శేఖర్, ఏపూరి నర్స య్య, చాట్ల రమేష్, చాట్ల మురార్జీ, పాస్టర్ హెలీషా, బలుగురి సుధాకర్, అద్దంకి ఏలీయా, అరికోట్ల భాస్కర్, చాట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీలను నియమించాలి: ఎడవల్లి

**మహబూబాబాద్, ఏప్రిల్07, ప్రభాతవార్త** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ కమిటీలను నియమించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సమావేశంలో మండల కమిటీలు, పట్టణ కమిటీలు, పార్టీ అనుబంధ సంఘాల కమిటీలు ఏప్రిల్ 20లోగా వేయాలని నియోజకవర్గ ఇంచార్జ్‌లను పార్టీ ఆదేశించినట్లు ఆయన పెర్కొన్నారు. అంతకుముందు ఏర్పాటు చేసిన కమిటీలు పూర్తిగా రద్దు అయినట్లు ఆయన తెలిపారు. పార్టీ కమిటీలల్లో అవకాశం కావాలనే ఆసక్తి ఉన్నవారు మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు అర్హత వివరాలతో పాటు ధరఖాస్తులను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, ఎఐసిసి ఆదివాసి గిరిజన జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు భూక్య మురళినాయక్, జాటోతు రాంచంద్రునాయక్, లూనావత్ రాధ, నెహ్రునాయక్, దస్రునాయక్, తోట వెంకన్న పాల్గొన్నారు.






# దమ్మపేటలో బిజెపి ఇంటింటి ప్రచారం



**దమ్మపేట, ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రం దమ్మపేటలో భారతీయ జనతాపార్టీ పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా శుక్రవారం బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబిసి జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ రంగా కిరణ్, మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు విశ్వేశ్వరరావు, బజ్జూరి శ్రీను, బాలాజీ, రామారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుక



**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి, గుడ్‌న్యూస్ వద్ద చర్చి, యోహాను ప్రార్తనామందిరం, సియోను ప్రార్థనామందిరం తదితర ప్రార్థనామందిరాల్లో మరియు మండలంలోని ఊట్లపల్లి, అచ్యుతాపురం, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, పాపిడిగూడెం, వినాయకపురం, నారాయణపురం, మల్లాయిగూడెం, ఆసుపాక తదితర గ్రామాలలో చర్చిల్లో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్ధనలు, గీతాలను ఆలపించారు. మతబోధకులు గుడ్‌ఫ్రైడే విశిష్టితను వివరించారు. అదే విధంగా శిలువతో ప్రదర్శనలు చేశారు.

# గుడ్‌ఫ్రైడే వేడుకల్లో అన్నదానం



**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** సూర్యతండాలో ఉన్న షాలోమ్ ప్రార్ధన మందిరంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ సోదరులు జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. తొలుత లూసీ గుడ్‌ఫ్రైడే వేడుకల విశిష్టతను వివరించి క్రీస్తు సందేశంను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, సంఘస్తులు పాల్గొన్నారు.

# క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 7**

క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాప విముక్తి కలిగిస్తుందని ఆర్‌సిఎం చర్చి సందేశకులు ఫాదర్ కనపర్తి ప్రకాశ్ అన్నారు. కారేపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో గల ఆర్‌సిఎం చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. రెవ. పాదర్ కనవర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో సిలువ యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా సిలువను ఊరేగించిన అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపవు ఒప్పుకోలు, దయాగుణాలు అలవర్చుకోవాలన్నారు. పాపవు జీవితాన్ని వదిలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకంలో చేరాలని బోధించారు. ఈ కార ్యక్రమంలో నిర్మల్ స్కూల్ సిస్టర్స్ శాంతి, గ్లోరి, రోషాల్, సెనిలా, జ్యోతి, గ్రామ ఉపదేశకులు కె ప్రసాద్, బాలు, వీరభద్రం, సునీత, అనిత, వినోద, ఉమారాణి, డేవిడ్, రత్తయ్య, నాగభూషణం, మరియన్న బి నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీను, బసవకుమార్, చిన్నప్ప, శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.




## సంకల్పం నెరవేరింది

### వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరి మధు

**వైరా, ఏప్రిల్07,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు జిల్లా 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు పిలుపు మేరకు మీల్స ఆన్ వీల్స్ ఉచిత నిత్య అల్పాహార కార్యక్రమం చేపట్టిన కార్యక్రమ ఉద్దేశం సంకల్పం నెరవేరిందని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు పేర్కొన్నారు. నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం జిల్లాల్లో వైరా, కొత్తగూడెం, తల్లాడతో పాటుగా నిత్యంగా అందించారని తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడ, వైరాలో జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 4లక్షల మందికి పైగా ఉచిత అల్పాహారం అందించారని నంబూరి మధుసూదన్‌రావు తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు మాట్లాడుతూ 60 రోజుల కార్యక్రమంలో భాగంగా 55వ రోజు లయన్ పెనుగొండ ఉపేంద్రరావు, సరిత దంపతుల పుట్టినరోజు సందర్భంగా తాటిపూడి గ్రామంలో 85 మందికి ఎస్సీ కాలనీలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టి 55 రోజులు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ధాతల నుండి సేకరించిన రూ.2.20లక్షలతో 10వేల మందికి పైగా నిరుపేదలకు ఉచిత నిత్యం అల్పాహారం కార్యక్రమం ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నందు గ్రామాల నందు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి సభ్యులతో పాటుగా శ్రేయోభిలాషులకు సహకరించిన 55 మందికి కృతజ్ఞతలు తెలియజేశారు. 380 కి పైగా సేవా కార్యక్రమాలు లయన్స్ సభ్యులు సహకారంతో పూరినత చేశామని, వీటితో పాటుగా క్యాలెండర్ ఈవెంట్స్ జిల్లా పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామని, రీజియన్ పరిధిలో లయన్స్‌క్లబ్



వైరాను జిల్లాలో నెంబర్ వన్‌లో ఉంచి నాకు సహకరించిన ప్రతి లయన్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి గ్రామ సర్పంచ్ బట్టా భద్రయ్య, ప్రముఖులు తాతా నిర్మల, సుదర్శన్, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆర్‌ఎంపి వెంకటేశ్వర్లు, మేడా మంగమ్మ, లయన్స్‌క్లబ్ జిల్లా నాయకులు చింతనిప్పు వెంకటేశ్వరరావు, వై.బుచ్చిరామారావు, సాయిబాబా మందిర కోశాధికారి లగడపాటి బోస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిలువ మోసిన టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్

**వైరా, ఏప్రిల్07,ప్రభాతవార్త:**

వైరాలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ క్రైస్తవ సోదరి సోదరులతో కలిసి సిలువ ఎత్తుకొని కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పాపాలను ఆయన తనపై వేసుకొని సిలువ మరణం పొందారని అన్నారు. యేసుప్రభువు చూపిన శాంతి, దయ, కరుణ, సేవ మొదలగు గుణాలను ఆయన మానవాళికి అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎవరైతే పేదలకు సహాయం




చేస్తారో అక్కడ నేను ఉంటానని, ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుంచి వచ్చిన క్రైస్తవ భక్తులకు, క్రైస్తవ పెద్దలు, నాయకులకు వైరాకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు ఫణితి సంజీవరావు జ్ఞాపకార్థం వారి సోదరులు ఫణితి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ మజ్జిగ ప్యాకెట్లు క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, చెరుకూరి కిరణ్, గొల్లపూడి కృష్ణారావు, పల్లపు కొండలు, ఫణితి శ్రీను, ఫణితి వెంకటేశ్వర్లు, మెరుగు వెంకటేష్, నడిపి వీరయ్య, తోటకూర గోపి, బ్రహ్మరాసి హనుమంతరావు, షేక్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు మజ్జిగ పంపిణీ

**వైరా, ఏప్రిల్07,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని పలు చర్చిల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్రైస్తవులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ 8వ వార్డు ఇంచార్జి నందిగామ మనోహర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వాణిజ్య నాయకులు భూమాత కృష్ణమూర్తి ఈ కార్యక్రమానికి ధాతగా వ్యవహరించారు. పార్టీ షారోను ప్రార్ధన మందిరం, క్రైస్ట్ చర్చి, బైబిల్ మిషన్ కృపా పెంతోకోస్తు చర్చి, క్రీస్తు సంఘములలో క్రైస్తవ సోదరీమణులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగా మనోహర్, ఫాస్టర్లు ప్రేమ్, స్టీవెన్సన్, చిలకా కోటయ్య, తెల్లూరి ప్రసాద్, యెహెజ్కేలు, యోహాన్, నాయకులు కన్నెగంటి



వెంకటేశ్వర్లు, తోటపల్లి రాములు, పాపగంటి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి సుదర్శన్, వేల్పుల రాము పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 7**

ఈనెల 11న చీమలపాడులో జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి సంబందించి సబా ప్రదేశాన్ని శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిపి మాలోతు శకుంతలతోపాటు మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. చీమలపాడు, తొడిదల గూడెం, రేలకాయలపల్లి, గేటు రేలకాయలపల్లి, జైత్రాంతండా, పాటిమీద గుంపు, టేకుల గూడెం, బాజుమల్లాయిగూడెం, బోటితండా పంచాయతీల పరిదిలో ఆత్మీయసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పార్టీ ఉన్నతికి తీసుకోవాల్సి న చర్యలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామ కమిటిల ఆధ్వర్యంలో బారీగా ఆత్మీయ సమ్మేళన కార ్యక్రమానికి కార్యకర్తలు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాలోతు కిషోర్, దర్మసోతు మౌనిక, చందర్, బానోతు కుమార్, రాంకిషోర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు

## 13 నుండి శివాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు

**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 7**



కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 13 నుండి మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ఆలయ ప్రదాన పూజారి గుండు రామచంద్రమూర్తి తెలిపారు. కారేపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని 60 సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటి ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 13న సాయంత్రం దేవాలయంలో మామిడితోరణంతో ప్రారంభం అవుతాయన్నారు. 14న పుణ్యాహవాచనం , అభిషేకాలు, కుంకుమపూజ, మహామంత్ర పుష్పాలు తీర్ధప్రసాద వినియోగం ఉంటుందన్నారు. 15న మంగళద్వని, సుప్రభాతం, విశేష హోమాలు, పూర్ణాహుతి, ఆశీర్వచనంతోపాటు మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం, సాయంత్రం గ్రామోత్సవం, ధ్వజారోహణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు

## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎంపి



**కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 7**

నానునగర్‌తండా సర్పంచ్ మాలోతు రాంజీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా శుక్రవారం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండాలని ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ పొంగులేటి అభ్యర్థి బానోతు విజయాబాయి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్‌చైర్మన్ బొర్రా తిరుపతిరావు, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరావు, గుగులోతు శ్రీనునాయక్, ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య యాత్ర

**వైరా, ఏప్రిల్07,ప్రభాతవార్త:**



మండలంలో లింగన్నపేట, విప్పల మడక, నారపనేనిపల్లి గ్రామాల్లో తిరుగుతూ మహనీయుల త్యాగాలను ఉపన్యాసాలతో మహిళలతో యువత, ప్రజలకు గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ జరుగుతున్న విషయాలు, అన్యాయాలను తెలియజేసి సంఘటితం చేస్తూ విజయవంతంగా సాగింది. ఈ యాత్రలో జిల్లా అధ్యక్షులు ఉదయ్‌స్వేరో, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాజు, అధికార ప్రతినిధి పృధ్వీ, మీడియా ఇంచార్జి రాము, వైరా మండల నాయకులు రాజశేఖర్, టి.రవి, టి.ప్రవీణ్, సురేష్, పవన్‌కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఇంటి ఎదుట యువతి ధర్నా



**కామేపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో యువకుడి ఇంటి ముందు యువతి శుక్రవారం ధర్నా నిర్వహించింది. ఆ యువకుడు తనను ప్రేమించి మరో యువతితో పెళ్ళికి సిద్దమైయ్యాడని ఆందోళన చేపట్టింది. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. అతనితో పెళ్ళి చేసేంతవరకు మౌనదీక్ష నిర్వహిస్తానని యువతి ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## చిన్నారిని దీవించిన విజయాబాయి

వైరా నియోజకవర్గ పొంగులేటి అభ్యర్ధి బానోతు విజయాబాయి శుక్రవారం మాదారం పంచాయతీలో సట్టు లింగయ్య కూతురు వెన్నెల ఓణీల అలంకరణ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో




# దళారుల పాలవుతున్న ధాన్యం

## కొనుగోలు కేంద్రాల కోసం రైతుల ఎదురుచూపులు..

*కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని లింగాల, పాయ్‌పూర్, ముచ్చవరం, ఎర్రబోయినపల్లి, యజ్ఞ నారాయణపురం, చెన్నూరు, బోడిమల్లె, వాచ్యానాయ్ తండా, రఘునాథగూడెం, చంద్రుపట్ల తదితర గ్రామాలలో గత 10 రోజుల నుంచి యాసంగి వరి కోతలు రైతులు 33 వేల ఎకరాలలో 15 వేల మంది రైతులు సాగు చేసిన వరి పంటను గత పది రోజుల నుంచి కోస్తున్నారు. రైతులు ధాన్యమును కల్లాల్లో ఆరబోసిన ధాన్యమును అక్కడికక్కడే దళారులు రైతుల వద్ద నుంచి 78 కేజీల బస్తా రూ. 1300/-లకు అక్కడికక్కడే రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ ధర అధికంగా ఉన్నా తప్పనిసరి పరిస్థితుల్లో కల్లాల వద్దకు వస్తున్న దళారులకు అమ్ముకుంటున్నారు. గత సంవత్సరం ఇదే సీజన్లో మహిళా సమైక్య, సొసైటీలు, డిసిఎంఎస్‌ల ఆధ్వర్యంలో 24 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ఈ





సంవత్సరం నేటికీ ప్రారంభించకపోవడం వలన పంట చేతికి వచ్చినా కూడా ప్రారంభించకపోవడం వలన రైతులు దళారులకు అమ్మతున్నారు. ఇదే అదునుగా భావించి దళారులు మూకుమ్మడిగా రింగ్ అయి తక్కువ ధరకు రైతు వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు కల్లాల్లోనే ఎంతో కొంద ధరకు అమ్మేసుకుంటున్నారు. అకాల వర్షంతో పాటు గాలి, ధుమారం, మసక మబ్బులు ఆందోళన కలిగిస్తూ ఉండటం వలన రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఉంటే కనీసం పెట్టిన పెట్టుబడులైనా వచ్చే అవకాశం ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఈ సమయంలో వరి కోతలు కోసి గ్రామాలకు దళారులు రైతుల వద్దకు వెళ్ళి కొనుగోలు చేస్తున్నారు. కోతలు ప్రారంభించి 10 రోజులైనా కొనుగోలు కేంద్రం తేదీలను నేటికి ప్రకటించకపోవడంతో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. మరి కొందరు రైతులు కల్లాల్లో మరియు ఇళ్ళ ముందు ధాన్యం రాశులను ఆరపోసి కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ సంవత్సరం అసలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారో లేదో అనుమానంగా ఉందని అందుకనే ఎంతో కొంతకు దళారులకు అమ్ముతున్నారు. ప్రభుత్వం, అధికారులు తగు నిర్ణయం తీసుకుని త్వరగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు రైతులు మొరపెట్టుకుంటున్నారు.

# ఘనంగా అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర

## అన్నదానం ప్రారంభించిన చైర్మన్లు

*తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంలో అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవారల జాతర రెండవ రోజైన శుక్రవారం కుంకుమ పూజతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మతాలకతీతంగా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదానం



ఏర్పాటు చేసిన నిర్వాహకులను వారు అభినందించారు. ఆలయ కమిటి చేస్తున్న కార్యక్రమాల పట్ల నిర్వాహకులు దొడ్డా శ్రీనివాసరావును వారు అభినందించగా నాయకులకు ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దొడ్డా శ్రీనివాసరావు, దూపాటి భద్రరాజు, డి. వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, శీలం కోటారెడ్డి, డైరెక్టర్ గోవిందు



శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, కోవెళ్ళ కృష్ణయ్య, దుగ్గిని సత్యనారాయణ, రాయపాటి శ్రీనివాసరావు, దూపాటి నరేష్‌రాజు, ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం తదితరులను పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి విజేత విజయవాడ జట్టు

*తల్లాడ, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి విజేత విజయవాడ జట్టు కైవసం చేసుకుంది. సెమీ ఫైనల్‌లో ప్రకాశం, విజయవాడ జట్లు తలపడగా ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో విజయవాడ జట్టు విజయం సాధించింది. అంతకు ముందు వైజాగ్, ప్రకాశం జట్లు తలపడగా వైజాగ్ జట్టుపై ప్రకాశం జట్టు విజయం సాధించింది. అలాగే రెండవ స్థానంలో ప్రకాశం జట్టు, మూడవ స్థానంలో యూనియన్ బ్యాంక్ హైద్రాబాద్, నాల్గవ స్థానంలో విశాఖపట్టణం జట్టు, ఐదవ స్థానం కర్నూల్ జట్టు, ఆరవ స్థానంలో సాయి సెంటర్ విజయవాడ జట్టు, ఏడవ స్థానంలో కొత్తగూడెం జట్టు, ఎనిమిదవ స్థానాన్ని హన్మకొండ జట్టు కైవసం చేసుకోగా, విజేతలకు నిర్వాహకులు నగదుతో పాటు షీల్డు బహుకరించారు.

**కుర్నవల్లి నిర్వాహకులా.. మజాకా...**

**ముగింపు పోటీలకు అన్ని పార్టీల నాయకులు హాజరు...**

**విస్మయం వ్యక్తం చేసిన కొందరు నేతలు..**

మండల పరిధిలోని కుర్నవల్లిలో స్వయం భూ వెంకటాచలపతి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన తెలుగు రాష్ట్రాల



స్థాయి కబడ్డి పోటీల ముగింపు కార్యక్రమానికి నిర్వాహకులు రాజకీయ నాయకులకు శాశించే విధంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగారు. కార్యక్రమానికి ఎవరూ ఊహించని విధంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పిసిసి కార్యదర్శి కోటూరి మానవతారాయ్, టిడిపి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు ఒకరికి తెలియకుండా ఒకరు హాజరు కావడంతో అక్కడికి హాజరైన స్థానిక క్రీడాకారులతో పాటు గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్నికల సీజన్ కావడమో, లేక క్రీడలపై అభిమానమో తెలియదు కాని నిర్వాహకులు స్థానిక నాయకులకు సమాచారం లేకుండానే ఎంచెక్కాగా సిపిఐ (ఎంఎల్), సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు మినహా టీఆర్ఎస్‌లోని మూడు గ్రూప్‌లు, కాంగ్రెస్‌లోని రెండు గ్రూప్‌లు, టిడిపి, సిపిఎం నుండి జిల్లానాయకులను కుర్నవల్లికి ఆహ్వానించటంలో సఫలీకృతుల య్యారు. ప్రధాన పార్టీల నాయకులు ఎవరికి వారు తమనే నిర్వాహకులు ఆహ్వానించారని అనుకుంటున్న తరుణంలో ఒకరికి తెలియకుండా మరొకరు క్రీడా మైదానానికి హాజరు కావడంతో కొందరు ఒకింత అసహనానికి గురైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా కుర్నవల్లి ఆలయ నిర్వాహకులు మహా ముదురులని చెప్పవచ్చు.

## శ్రీ అభయాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గనియాతండా గ్రామంలోగల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, జట్పి కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, జర్పుల రాములు, బానోత్ కృష్ణ తదితరులున్నారు.

## కల్లూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





*కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

గుడ్ ఫ్రైడే వేడుకలను కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, ఆర్‌సిఎం, సిఎస్ఐ చర్చిల పరిధిలో క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పురవీధులలో మార్గ సిలువ ప్రదర్శనలు జరుపుకుంటూ, క్రీస్తు ప్రభువు మరణ సమయంలో 14 సార్లు పడిన శ్రమలను స్మరించుకుంటూ, క్రీస్తు మరణాన్ని ప్రత్యక్షంగా కండ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. పాటలతో, బైబిల్ వాక్యాలతో, ఉపవాసాలతో ప్రార్ధనలు చేశారు. ఉపవాస దీక్షలతో ఉన్న దీక్షా సోదరులు నేటితో ఉపవాస దీక్షలను విరమించారు. ప్రత్యేకంగా పెద్ద కోరుకొండి, వెన్నవల్లి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చిన్న కోరుకొండి, వెంకటాపురం, పోచవరం, మర్లపాడు తదితర గ్రామాల క్రైస్తవులు మూడు కిలోమీటర్లు సిలువ మార్గ ప్రదర్శనతో వెన్నవల్లి గుట్ట వద్ద మూడు గంటల వరకు ప్రత్యేక ఉపవాస ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమాలలో మత గురువులు విన్సెంట్, జోజిబాబు, నరేష్, లూర్దుతో పాటు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శత్రువునైనా ప్రేమించమనే క్రీస్తు సందేశం ఆదర్శనీయం



*కల్లూరు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త*

క్రీస్తు కరుణామయుడని, ఆయన పాటించిన సహనం, ప్రేమ, దయ, శాంతి, త్యాగం వంటి విలువలు, శత్రువునైనా ప్రేమించమనే ఆదర్శం యావత్ మానవాళి అనుసరించదగ్గవని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. జీసస్ అందించిన శాంతి సందేశాన్ని ప్రజలు మరోసారి మననం చేసుకోవాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన బోధనల్లో మానవీయత ఉందని కొనియాడారు. కల్లూరులో శిలువ మార్గం ప్రదర్శనలో శిలువను సండ్ర వెంకట వీరయ్య మోశారు. గుడ్ ఫ్రైడే పర్వదినానికి ముందుగా దాదాపు నెల రోజులుగా ఉపవాస దినాలను పాటిస్తూ, ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ, ఎల్లవేళలా ప్రేమని, కాంతిని కురింపిచే ఆ కరుణామయుడిఆశీస్సులుఅందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి : బ్రహ్మయ్య



నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): ఈ నెల 9వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను ఆయన విడుదల చేసారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీలకు ఆయన కరపత్రాలను అందచేసారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆధ్వర్యం లో మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను బిఆర్ఎస్ గ్రామ కమిటీలు బాధ్యతగా తీసుకుని ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలను అందచేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీస్సులతో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ శ్రేణులను, ప్రజలను ఆత్మీయ సమ్మేళనంకు తీసుకు వచ్చే బాధ్యతను బిఆర్ఎస్ గ్రామ కమిటీలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల, గ్రామ కమిటీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మంగాపురం గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, స్థానిక ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కనమర్లపూడి రాము, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, మాదాసు ఆదాం, బచ్చలకూరి శ్రీనివాసరావు, పెద్దపాక వెంకటేశ్వర్లు, నేరెళ్ళ నర్సింహరావు, చిలకబత్తిన వీరబాబు, కుక్కల సామేలు, భూక్య వెంకటేశ్వరరావు, సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేయండి

నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): ఈ నెల 8వ తేదీన సికింద్రాబాద్‌కు విచ్చేయనున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.11వేల కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానమంత్రి నరేంద్రమోడి చేపట్టనున్నారని ఆయన చెప్పారు. శుక్రవారం విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన చెప్పారు. న్యాయ పోరాటం ద్వారా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ విడుదల అయ్యారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని కల్వకుంట్ల రాజ్యాంగం అమలు అవుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

# పాలేరులో సీపీఎం పోటీ చేయడం ఖాయం

- కమ్యూనిస్టుల గెలుపును ఎవరూ ఆపలేరు
- సీపీఎం మండల కార్యదర్శి శ్రీను



తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుండి సీపీఎం పోటీచేయడం ఖాయమని, గెలుపును ఎవరూ ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే అది వామపక్షాలతోనే సాధ్యపడుతుందని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ గుర్తించాలని, అనవసరంగా కమ్యూనిస్ట్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. ప్రస్తుత అధికార ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పి కొంతమంది లోకల్ ప్రతినిధుల పోకడలతో ఆ సంక్షేమ పథకాలు ప్రజలకు అందట్లేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, భక్తరామదాసు ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలో చెరువులకు నీళ్ల అందట్లేదని, చెరువులకు నీళ్ల అందించాలని, మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, ఆ స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలన్నారు. అదేవిధంగా వివిధ బ్యాంకుల్లో ఉన్న రైతుల ఖాతాలకు బ్యాంక్ అధికారులు పెండింగ్‌లో ఉన్న అప్పులను చూపిస్తూ పెన్షన్లు హోల్డ్‌లో పెట్టడం ద్వారా పింఛన్లు తీసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత నిధులు, నియమకాల పేరుతో సాధించుకున్న తెలంగాణలో ఇప్పటి వరకు అభివృద్ధి ఫలాలు అందరికీ దరిచేరట్లేదని ఆయన అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళు, రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు అంగిరేకుల నర్సయ్య, వేగినాటి వెంకట్రావు, మండల నాయకులు బింగ్ రమేష్, వీరన్న, మహేందర్, నాగేశ్వరరావు, ప్రసాద్, సురేష్, నిర్మల్‌రావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీలో భాగస్వామ్యం అయిన బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించాలి

- పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు



మోతె, ఏప్రిల్ 7, (ప్రభాతవార్త): రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని కఠినంగా శిక్షించి, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని విబలాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కష్టపడి, కుటుంబాలకు దూరంగా ఉండి ఉన్నత ఉద్యోగాలు చేయాలని అనేక మంది నిరుద్యోగులు శిక్షణా కేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుని ఉద్యోగం కోసం పరీక్ష రాసిన తర్వాత పేపర్ లీకేజీ వ్యవహారం బయటికి రావడం దీని వెనక బీజేపీ హస్తం ఉండడం, లీకేజీని స్వయంగా నడిపించడం నిరుద్యోగులను మోసం చేసినట్టే అని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ పదవ తరగతి పేపర్ లీక్ చేయడం దీని వెనుకాల కూడా బీజేపీ హస్తం ఉండటం దారుణం అని ఇది బీజేపీ చేసిన కుట్ర అని దీనికి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూత్రదారిగా ఉండడం బీజేపీ కావాలని నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతుందని ఆయన అన్నారు. వెంటనే పేపర్ లీకేజీకి పాల్పడిన బండి సంజయ్‌ని దానిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ముల్కూరి గోపాల్‌రెడ్డి, గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, ముల్కూరి సాగర్‌రెడ్డి, మన్నెమ్మ, శ్వేత, వెంకన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.




# గాయపడిన విద్యార్థికి ఆర్థిక సహాయం



నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్ష రాసి ఇంటికి వెళ్తున్న నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి ఫస్ట్ ఇయర్ విద్యార్థి పాఠన్ అజ్మిత్‌ఖాన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. వి ద్యార్థి పాఠన్ అజ్మిత్‌ఖాన్ తలకు బలమైన గాయం తగిలి తలలో బ్లడ్‌క్లాట్ అవ్వడంతో ఆపరేషన్ చేయాల్సి పరిస్థితి ఉందని వైద్యులు చెప్పారు. దీంతో సదరు విద్యార్థి పాఠన్ అజ్మిత్‌ఖాన్‌కు అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ, కళాశాల సీనియర్ అధ్యాపకులు వై.సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యం లో అధ్యాపకులు, సిబ్బంది శుక్రవారం రూ.18,500లు నగదును ఆర్థిక సహాయంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంధపాలకులు రమాదేవి, అధ్యాపకులు రవి పాల్గొన్నారు.



# డైనింగ్‌హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన

నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా నాచేపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు రూ.16 లక్షలు వ్యయంతో నిర్మించనున్న డైనింగ్‌హాల్ నిర్మాణానికి శుక్రవారం నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్ శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డిఈ చంద్రశేఖర్, ఏఈ కోటేశ్వరరావు, ఉపాధ్యాయుడు రాజేష్, పెద్దలు కృష్ణారావు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేలకొండపల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త): ఈ నెల 8వ తేదీన నేలకొండపల్లి నందు విద్యుత్ లైన్‌ల క్రింద ఉన్న చెట్ల కొమ్మలను కొట్టు కొరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాను నిల్పి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఇ కె.రామారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు



విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# 14వరకు న్యాయ వారోత్సవాలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్07, (ప్రభాతవార్త సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బిటి రణదివే వర్ధంతి నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 వరకు న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల వివక్షత, అణిచివేత, దోపిడి, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, మనువాదాన్ని మట్టుబెట్టేందుకు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలు కూడా జమిలిగా నిర్వహిస్తామని తెలిపారు. అందులో

# జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం : కలెక్టర్ అనుదీప్



**కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:** జిల్లాలోని చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో హెల్తీ పంచాయతీ అవార్డు రావడం పట్ల కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. 9 అంశాల్లో అవార్డులు ఎంపిక ప్రక్రియ జరిగిందని, వాటిలో హెల్తీనత పంచాయతీ విభాగంలో గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానం లభించినట్లు చెప్పారు. పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, పచ్చదనం పెంపొందించేందుకు చేపట్టిన చర్యలు, మురుగునీరు నిర్వహణ తదితర అంశాలపై చేసిన కృషికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవం అని ఆయన పేర్కొన్నారు. వ్యర్థాలు, వ్యాధులు నుంచి స్వచ్ఛత కోసం చేసిన కృషి ఫలితంగా నేడు మన జిల్లాకు జాతీయ అవార్డు లభించిందని అనానరు. అవార్డు సాధనకు కృషి చేసిన సర్పంచ్ సుజాత, సెక్రటరీ షర్మిలను, డీపీవో రమాకాంత్, డీఆర్డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విదానయలత, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, డీఎంహెచ్‌వో శిరీషలను అభినందించారు.

# సింగరేణి సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం

**- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:** సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకమని, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం సీఎస్ఆర్ నుంచి అనేక నిధులు ఖర్చుచేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేసిన పలు కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు రూ.29లక్షలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల నందు రూ.23లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ స్కూలు, కళాశాలల్లో మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధి పనులకు పెద్దమొత్తంలో సింగరేణి యాజమాన్యం నిధులు ఖర్చుచేయడం ప్రశంసనీయమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి, స్థానిక పట్టణ అభివృద్ధికి కూడా సమప్రాధాన్యత ఇస్తుందన్నారు. పరిసర గ్రామాలు, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు అంతర్గతరోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలవంటి అభివృద్ధిపనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధుల ద్వారా జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో రూ.52లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహరావు, ఎంపీపీ కారం విజయకుమారి, ఎంపీటీసీ సభ్యులు రమ్య, సర్పంచ్ బచ్చల భారతి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఈఈ ప్రవీణ్, పర్సనల్ ఆఫీసర్ రామేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, రామిరెడ్డి, జావిద్‌పాష తదితరులు పాల్గొన్నారు.




# పల్లె పల్లెకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ కరపత్రాలు పంపిణీ

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** భద్రాచలం పట్టణంలో శుక్రవారం వెంకటేశ్వర కాలనీ నందు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించడం జరిగిందని, భద్రాచలం అభివృద్ధి బీజేపీ పార్టీతో మాత్రమే సాధ్యమవుతుందని ఇంటింటికీ తెలపడం వివరించడం జరిగిందని బీజేపీ నాయకులు పేర్కొనారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీపీ చెరుకూరి సతీష్‌కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్కెర కోటేశ్వరి, భద్రాచలం మండలం అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, జిల్లా ఓబీసీ కార్యదర్శి కేశవ, మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, ట్రైబల్ ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మండల సెక్రటరీ సుధాకర్, ఓబీసీ మండల వైస్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, మహిళ నాయకురాలు సమీరా తదితరులు పాల్గొన్నారు.





# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి సుజాత



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి సుజాత దర్శించుకున్నారు. న్యాయమూర్తి సుజాత భద్రాచలం చేరుకోగానే భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి నీలమ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానంలోకి రాగానే దేవస్థాన అర్చకులు, అధికారులు వేదపండితులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. దేవస్థాన అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి, భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమొంటోను బహూకరించారు.

# భద్రాద్రి రామాలయం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి విజయవాడ వాస్తవ్యులు రవెళ్ళ సతీష్, హేమసుధ దంపతులు వారి కుమారులు కుమార్తెలు అయిన ఆర్.రతకరస్యా, ఆర్.నిత్య నందిని, ఆర్.వెంకటనందన్‌ల పేరున ఒక్కొక్కరి తరుపున రూ.1,01,116ల చొప్పున రూ.3,33,348లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవికి అందజేశారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.